# ఆదిత్య డిగ్రీ కళాశాలలో తెలుగు భాషాభివృద్ధికై భాషా ప్రాజెక్టులు నిర్వహణ

**విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయాలి- డాక్టర్ బి.ఈ.వి.ఎల్. నాయుడు**



**కాకినాడ,నవంబర్ 29 (వార్తాప్రభ) :** ఆదిత్య డిగ్రీ కళాశాల(స్వయం ప్రతిపత్తి ) తెలుగు విభాగం ఆధ్వర్యంలో భాషాభివృద్ధి భాషా ప్రాజెక్టులను రూపొందించినట్లు ఆదిత్య డిగ్రీ పీ.జి కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఈ.వి.ఎల్. నాయుడు తెలియజేశారు. తెలుగు భాషపై విద్యార్థులు మరింత పట్టు సాధించాలనే ఉద్దేశంతో ఆదిత్య డిగ్రీ కళాశాల తెలుగు శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులతో 600లకు పైగా భాషా ప్రాజెక్టులను తయారు చేయించారు. విద్యార్థులు తమ గ్రామాలకు చెందిన గ్రామీణ విశేషాలతోపాటు, కవితలు,కథలను ఈ ప్రాజెక్టులలో పొందుపరిచారు.వీరిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు డాక్టర్ బిఈవిఎల్ . నాయుడు ప్రశంసా పత్రాలను,జ్ఞాపికలను అందించారు.ఈ సందర్భంగా డాక్టర్ నాయుడు మాట్లాడుతూ ఈ విధమైన ప్రాజెక్టు వర్కుల వలన భాషాభివృద్ధితో పాటు విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయవచ్చు అని అన్నారు.తెలుగు భాషా పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.తెలుగు ప్రాజెక్టులను పర్యవేక్షించిన ఆదిత్య డిగ్రీ కళాశాలల డిన్ టీ తేజేశ్వరరావును ఈ సందర్భంగా డాక్టర్ నాయుడు అభినందించారు. బీకాం చదువుతున్న ఎం.హర్షిత ప్రథమ, బిఎస్సీ చదువుతున్న టి. యశస్విని ద్వితీయ, బీసీఏ డేటా సైన్స్ చదువుతున్న ఎన్.జ్యోస్న తృతీయ స్థానాలు సాధించారు. ఈ సందర్భంగా తెలుగు శాఖ విభాగాన్ని ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్.ఎన్. శేషారెడ్డి, డిగ్రీ, పీజీ కళాశాలల సెక్రటరీ ఎన్. సుగుణ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సి. సత్యనారాయణ, క్యాంపస్ ఇన్చార్జి మూర్తి విద్యార్థులను అభినందించారు.

# ఎస్ బిసి -కెటిసి ఆధ్వర్యంలో 1000 మంది గర్భిణీ స్త్రీలకు ఉచిత పౌష్టిక ఆహార పంపిణీ




**సామర్లకోట,నవంబర్ 29 (వార్తాప్రభ) :** సామర్లకోట మండలం ఉండూరు బ్రహ్మానందపురం ఎస్ బిసి -కెటిసి రెసిడెన్షియల్ క్యాంపస్ నందు సుమారు 1000 మంది గర్భిణీ స్త్రీలకు కెటిసి ప్రిన్సిపల్ సౌమ్య సుమలత , డాక్టర్. రమ్య ఆశలత వారి చేతుల మీదుగా ఉచిత పౌష్టిక ఆహార పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ , డా. సోడదాసి. ప్రవీణ్ చక్రవర్తి ఎస్ బిసి-కెటిసి స్వచ్ఛంద సంస్థ ద్వారా బడుగు బలహీన వర్గాలకు జరుగుతున్న సేవా కార్యక్రమాలను ఉద్దేశించి మాట్లాడుతూ వాటిలో భాగంగా నేడు కాకినాడ,సామర్లకోట, పెద్దాపురం మండల పరిధికి చెందిన అన్ని గ్రామాలలో ఉన్నటువంటి గర్భిణీ స్త్రీలకు,బాలింతలకు పౌష్టిక ఆహారాన్ని అందించామని తెలిపారు. తదుపరి కెటిసి రెసిడెన్షియల్ క్యాంపస్ అధినేతలు సౌడదాసి.కిరణ్ కుమార్ గారు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న గర్భిణీ స్త్రీలు బాలింతలు ఈ పౌష్టిక ఆహారం తీసుకోవడం ద్వారా తల్లి బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని , ప్రతి గర్భిణీ స్త్రీ ఇంటి వద్ద త్రాగునీటి సమయంలో ఆహార సమయంలో తగు జాగ్రత్త తీసుకోవాలని సూచించారు,కెటిసి ప్రిన్సిపల్ సౌమ్యా సుమలత మాట్లాడుతూ భవిష్యత్తులో పిల్లల చదువు విషయంలో కేటీసీ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ ద్వారా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి గర్భిణీ స్త్రీలకు డాక్టర్.రమ్య ఆశలత,డాక్టర్.రేష్మ , వైద్య సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ ఎయిట్ సొసైటీ వారు (హెచ్ వైడి) , సిలోమ్ (కెకెడి) ,జన వికాస (శ్రీకాకుళం), జన వికాస సంస్థ ( మదనపల్లి) , ACTION IN DISTRESS ( HYD ) , PRESS ( HYD) , PARI - CHARI ఫౌండేషన్ (కెకెడి), ప్రవీణ్ చక్రవర్తి ఫౌండేషన్ ( కెకెడి), సిఆర్డీఎస్ ( విఐజెడ్) ,అంగన్వాడి సెక్టార్ ఇన్చార్జిలు అంగన్వాడీ టీచర్లు ఆయాలు, ఏ.న్.మ్ లు , స్థానిక నాయకులు కేటీసీ స్కూల్ స్టాఫ్ వారు పిఎస్ఆర్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు అప్రమత్తంగా ఉండాలి..



**తిరువూరు,నవంబర్ 29 (వార్తాప్రభ) :** తుఫాను ప్రభావంతో వర్షాలు పడే అవకాశం ఉన్నందున వరికోతలను రైతులు వాయిదా వేసుకోవాలని తిరువూరు తహసీల్దారు జీ లక్ష్మి సూచించారు. శుక్రవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన ఆమె రైతులు ఇప్పటికే కోసిన ధాన్యాన్ని తడవకుండా పరదాలు కప్పి జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. దగ్గరలో ఉన్న కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తరలించాలని, ఇందుకు అవసరమైన ఖాళీ గోనెసంచులు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎటువంటి ఇబ్బంది కలిగినా తెలియజేయాలని, ఇందుకు అవసరమైన సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. తిరువూరు మండల వ్యవసాయాధికారిణి పీ పద్మ రైతులకు పలు సూచనలు చేశారు.

# ఐఐటి మద్రాస్ ఎన్పీటీఈఎల్ బృందాన్ని కలిసిన ఆర్జీయూకేటీ బృందం



**నూజివీడు,నవంబర్ 29 (వార్తాప్రభ) :** ఆర్జీయూకేటీలో చదువుతున్న విద్యార్థులకు ఎన్పీటీసీఎల్ కోర్సులను అమలు చేయడానికి సంబంధించి ఐఐటి మద్రాస్ ఎన్పీటీసీఎల్ బృందంతో జరిపిన చర్చలు సఫలమయ్యాయి. ఇందులో భాగంగా ఆర్జీయూకేటీ నాలుగు క్యాంపస్లలో చదువుతున్న విద్యార్థుల సంఖ్యను దృష్టిలో ఉంచుకొని ఫీజు సడలింపు కల్పించాలని అలాగే ఆర్జీయూకేటీ విద్యార్థులకు ఒక పరీక్ష కేంద్రాన్ని స్థాపించాలని అభ్యర్థించగా ఐఐటి మద్రాస్ ఎంపీటీఈఎల్ బృందం సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆర్జీయూకేటీలో ఇంజనీరింగ్ మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు రెండు ఎలెక్టివ్ లు మరియు ఇంజనీరింగ్ నాలుగవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఒక అలెక్టివ్ ను ఎన్పిటిసిఎల్ ద్వారా అందించాలని ప్రణాళిక రూపొందిస్తున్నట్లు ఆర్జీయూకేటీ రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. అమరేంద్ర కుమార్ తెలియజేశారు. ఈ విధానం విశ్వవిద్యాలయంలో బోధకుల కొరతను పరిష్కరించడంలో సహాయపడటమే కాకుండా బోధన నాణ్యతను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఈ కార్యక్రమంలో డి. శ్రావణి, సెంట్రల్ డిఎన్, టి.శ్యామ్ సెంట్రల్ ప్లేస్మెంట్ ఆఫీసర్, బండి ప్రసాద్ సిఏఓ, మరియు డాక్టర్ బి. లక్ష్మణ్ రావు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థిక శక్తిగా ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

- ముఖ్యమంత్రిగా చేసిన తొలి 5 సంతకాలలో స్కిల్ సెన్సెస్ ఫైల్ ఒకటి
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ,నవంబర్ 29 (వార్తాప్రభ) :** అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ ను అగ్రగామిగా నిలిపేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నూతన సంస్కరణలు, యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టారని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు తంగిరాల సౌమ్య స్పష్టంగా. శుక్రవారం స్థానిక మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వారి సాధ్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమంలో ఎమ్మెల్యే సౌమ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే సౌమ్య మాట్లాడుతూ అవని నుంచి అంతరిక్షం వరకు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా మహిళలు దూసుకెళ్తున్నారని కొనియాడారు. హైదరాబాద్ ను ఒక మహానగరంగా తీర్చిదిద్దిన మహా మేధావి,అనుభవశాలి చంద్రబాబు నాయుడు నాయకత్వం మన రాష్ట్రానికి ఒక వరమని సౌమ్య ప్రశంసించారు. స్కిల్ సెన్సెస్ నిరుద్యోగ యువతకు ఉపయోగకరంగా ఉండాలని ఆమెకు కోరారు. ఈ కార్యక్రమంలో స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అధికారులు, మహిళా పాలిటెక్ని కళాశాల యజమాన్యం, మరియు స్థానిక కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా ప్రమాణాల పెంపే లక్ష్యంగా బోధన అందించండి

- సంక్షేమ వసతి గృహ విద్యార్థులపై ప్రత్యేక దృష్టిపెట్టండి -జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ







**ఏ.కొండూరు/మైలవరం,నవంబర్ 29 (వార్తాప్రభ) :** విద్యా ప్రమాణాల పెంపే లక్ష్యంగా బోధన అందించి ఫలితాల్లో ఎన్టీఆర్ జిల్లా ను అగ్రగామిగా నిలిపేలా కృషిచేయాలని, సంక్షేమ వసతి గృహ విద్యార్థులపై ప్రత్యేక దృష్టిపెట్టి విద్యార్థుల సమగ్రా భివృద్ధికి తోడ్పడాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.జిల్లా కలెక్టర్గా బాధ్యతలు చేపట్టిన తర్వాత డా.లక్ష్మీశ తొలి క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా శుక్రవారం స్థానిక శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు,అధికారులతో కలిసి ఏ.కొండూరులోని కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విద్యాలయంలో అదనపు తరగతి గదుల నిర్మాణ పనుల ను పరిశీలించిన కలెక్టర్ త్వరితగతిన పనులు పూర్తిచేసి అందుబాటులోకి తీసుకు రావాలని అధికారులను ఆదేశిం చారు.విద్యార్థులతో ముచ్చటించి విద్యా బోధన వివరాలను అడిగి తెలుసుకున్నా రు.విద్యార్థులకు అందిస్తున్న భోజనం, వసతి సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లా విద్యలకు నిలయంగా గుర్తింపు పొందిందన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన అందించి ఉత్తమ ఫలితా ల సాధన లక్ష్యంగా ఉపాధ్యాయులు కృషిచేయా ల్సిన అవసరముందన్నారు. విద్యార్థులకు ఎప్పటికప్పుడు ప్రాథమిక పరీక్షలు నిర్వహించి విద్యలో వెనుకబడి న వారిని గుర్తించి,ప్రత్యేక దృష్టిపెట్టడం తో పాటు ప్రత్యేక క్లాసులు నిర్వహించా లన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహి స్తున్న మధ్యాహ్న భోజన పథకంపై ప్రభుత్వం మరింత ప్రత్యేక దృష్టిపె ట్టడం జరిగిందని. విద్యార్థుల అభిరుచులకు అనుగుణంగా మార్పులు చేసిన మెనూ ప్రకారం పథకాన్ని అమలుచేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిం దన్నారు.ఇందుకు అనుగుణంగా కస్తూరిబా బాలికా విద్యాలయంలో భోజన, వసతి సౌకర్యాలపై మరింత దృష్టిసారించి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.విద్యార్థుల తల్లిదండ్రు లతో తరచు సమావేశాలు నిర్వహించి, విద్యార్థుల స్థితిగతులను వివరించి ఆరోగ్యకర వాతావరణాన్ని కల్పించేందుకు కృషిచేయాలన్నారు.

**ధాన్యం కొనుగోలుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం:** ఎ.కొండూరు డయాలసిస్ కేంద్రాన్ని సందర్శించి తిరిగివెళ్తూ మార్గం మధ్య లో కలెక్టర్ ఓ రైతుతో ముచ్చటించారు. ఆయన పండించిన ధాన్యాన్ని పరిశీలిం చారు.జిల్లాలో ఖరీఫ్ సీజన్కు సంబంధించి రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు అవసరమైన కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకునేలా ప్రభుత్వం ద్వారా విక్రయించుకొని మద్దతు ధర పొందేలా కృషిచేస్తున్నామన్నారు.తుఫా ను హెచ్చరికల నేపథ్యంలో జిల్లాలోని రైతాంగాన్ని అప్రమత్తం చేయడం జరిగిం దన్నారు.వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు రైతులకు అండగా నిలిచి ఎలాంటి నష్టం జరక్కుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆయా అధికారులను ఆదేశించామన్నారు. రైతులు ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రైవేటు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించడం జరిగిందన్నారు.రైతులకు ఎప్పటికప్పు డు సలహాలు సూచనలు అందించి ప్రభుత్వ పరంగా వెన్నంటి ఉంటామని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.కలెక్టర్ వెంట వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

# ప్రజాసేవకై తపించిన ప్రకాశరావు

- ఎన్ కే ఎస్ విగ్రహాన్ని ఆవిష్కరించిన బూరగడ్డ
- నివాళులు అర్పించిన యార్లగడ్డ పిన్నమనేని





**పెడన,నవంబర్ 29 (వార్తాప్రభ) :** ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రకాశరావు చూపించిన చొరవ తెగువ ప్రశంసనీయమని శాసనసభ మాజీ ఉపసభాపతి బూరగడ్డ వేదవ్యాస్ అన్నారు. సీనియర్ రాజకీయ వేత్త ఎన్ కే ఎస్ ప్రకాశరావు విగ్రహావిష్కరణ శుక్రవారం నాడు పెడన మండలం చేవేంద్ర గ్రామంలో జరిగింది. మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావులతో కలిసి విగ్రహావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా అనంతరం జరిగిన బహిరంగ సభలోవ్యాస్ మాట్లాడారు.నిధులు సాధించే విషయంలో ప్రకాశరావు తనతో మొండి పట్టుదలగా వ్యవహరించే వారని అన్నారు. తాను శాసనసభ్యునిగా ఉన్నప్పుడు ప్రకాశరావు మండలానికి ఎన్నో పనులను చేయించుకున్నారని చెప్పారు. తామిద్దరిది మామ అల్లుళ్ల సంబంధం అని అన్నారు. చనిపోయే వరకు పదవులను నిర్వహించిన ఘనత ఆయనదేనన్నారు. పదవులు లేకుండా ఆయన ఏనాడు ఖాళీగా లేరని చెప్పారు. మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సమస్యల మీద ప్రకాశరావుకు మంచి పట్టు ఉందని తెలిపారు. తమ తండ్రి కోటేశ్వరరావు తో ప్రకాశరావుకు మంచి సంబంధాలు ఉన్నాయని చెప్పారు. కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకునిగా ఆయన మెలిగారు అని అన్నారు. ఆయన స్మారక చిహ్నం గా విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ సహకార రంగంలో ప్రకాశరావుకి మంచి అనుభవం ఉందన్నారు. కెడీసీసీ చైర్మన్ గా తాను పాలకవర్గం సభ్యునిగా అయన పని చేసిన సమయంలో ఇద్దరి మధ్య మంచి సంబంధాలు కొనసాగాయి అన్నారు. జిల్లాలోని సీనియర్ నాయకునిగా పేరు గడించిన ప్రకాశరావు విగ్రహాన్ని ఏర్పాటు చేయడం పట్ల కుటుంబ సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో బూరగడ్డ శ్రీ కుమార్ గుడిసేవ రామారావు అంబటికాంతారావు పిన్నింటి మహేష్ జన్ను నాగమల్లేశ్వరావు నల్లమోతు చంద్రమోహన్ గరికపాటి రామానాయుడు వివిధ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# జాతీయ కబడ్డి పోటీలకు కృష్ణ యూనివర్సిటీ మహిళా కబడ్డీ జట్టు





**మైలవరం,నవంబర్ 29 (వార్తాప్రభ) :** స్థానిక డా.లకిరెడ్డి హనిమి రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇటీవల నిర్వహించిన క్రిష్ణ యూనివర్సిటీ అంతర్ కళాశాలల మహిళా కబడ్డీ పోటీలలో యూనివర్సిటీ పరిధిలోని కళాశాల నుంచి ప్రాతినిధ్యం వహించిన మహిళ ల జట్లనుంచి ఒక మెరుగైన కబడ్డీ జట్టు ఎంపిక చేయడం జరిగిందని,ఈ నెల 29వ తేదీ నుంచి తమిళనాడులో నిర్వహిస్తున్న దక్షిణ భారతదేశ అంతర్ విశ్వవిద్యాలయాల పోటీలకు పంపించ డం జరిగిందని యూనివర్సిటీ ఆర్గనైజ్ సెక్రెటరీ మేజర్ మన్నె స్వామి తెలియజే శారు.ఈ టోర్నమెంట్లో పాల్గొన్న జట్లలో వివిధ కళాశాలల నుంచి క్రిష్ణ యూనివ ర్సిటీ ఛాంపియన్స్ అయిన లకిరెడ్డి హనిమి రెడ్డి కళాశాల నుంచి ద్వితీయ బి.ఏ చదువుతున్న ఢిల్లీశ్వరి, అశ్వినీలు మొదటి బిఎస్సీ చదువుతున్న హారిక లు ఏజి ఎస్ జి ఎస్ (AG SGS) కళాశాల ఉయ్యూరు నుంచి దీక్షిత, హారిక లు, విజయవాడ సిద్ధార్థ మహిళా కళాశాల నుంచి దీవెన, త్రివేణి లు,నలంద డిగ్రీ కళాశాల నుంచి వీరాదేవి, పిబి సిద్ధార్థ కాలేజ్ నుంచి దేవిశ్రీ,ఎస్ ఆర్ ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజి నుంచి స్రవంతి, ఆంధ్రా లయోల కాలేజీ నుంచి మల్లీశ్వరి మరియు నున్న వికాస్ కళాశాల నుంచి తులసి లు ఎంపికైనట్లు టోర్నమెంట్ ఆర్గనైజింగ్ ఛైర్పర్సన్ అండ్ ప్రిన్సిపాల్ డా.ఇల్ల రవి తెలిపారు. తమిళనాడు లోని అలగప్పా యునివర్సిటీ, కరైకుడి లో జరిగే దక్షిణ భారత పోటీలలో పాల్గొనే యూనివర్సిటీ మహిళా కబడ్డీ జట్టు కు స్థానిక కళాశాల ఫిజికల్ డైరెక్టర్ మరియు ఆర్గనైజింగ్ సెక్రెటరీ మేజర్ మన్నే స్వామి యూనివర్సిటీ టీం మేనేజర్ గా వ్యవహరిస్తారని పేర్కొన్నా రు.అలాగే అక్కడ జరిగే దక్షిణ భారత పోటీల్లో పాల్గొనే 82 మహిళా యూనివర్సిటీల నుంచి మెరుగైన 4 యూనివర్సిటీలను ఆల్ ఇండియా పోటీ లకు ఎంపిక చేయడం జరుగుతుందని కృష్ణా యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ డా.నవీన లావణ్య తెలియజేశా రు.

# మానసిక వికలాంగుల మధ్య ఘనంగా మూల్పూరి సాయి కళ్యాణి జన్మదిన వేడుకలు

**శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ట్రస్టీకి విరాళం అందించిన మూల్పూరి సాయి కళ్యాణి, సురేందర్ దంపతులు**





**హనుమాన్ జంక్షన్,నవంబర్ 29 (వార్తాప్రభ) :** తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మూల్పూరి సాయి కళ్యాణి జన్మదిన వేడుకలు కృష్ణా జిల్లా, గన్నవరం నియోజకవర్గం, హనుమాన్ జంక్షన్ పట్టణంలోని ఆశాజ్యోతి మానసిక వికలాంగుల సంక్షేమ ఆశ్రమంలో శుక్రవారం నాడు ఘనంగా జరిగాయి. ముందుగా హనుమాన్ జంక్షన్లోని నూజివీడు రోడ్డులో శ్రీశ్రీశ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కొరకు 50,116/- రూపాయలను దేవాలయ ట్రస్టీ సభ్యులు కాకాని అరుణ, సుంకర సుభాష్ చంద్రబోస్ లకు మూల్పూరి సాయి కళ్యాణి, సురేందర్ కుమార్ దంపతులు విరాళం అందించారు. ఈసందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వేదపండితులచే ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అర్చకులు అందించారు. అనంతరం ఆశాజ్యోతి మానసిక వికలాంగుల సంక్షేమ ఆశ్రమంలో మానసిక వికలాంగుల మధ్య కేక్ కట్ చేసిన అనంతరం దుస్తులు, స్వీట్లు పంపిణీ చేశారు. వికలాంగులకు విందు భోజనాలు ఏర్పాట్లు చేశారు. మానసిక వికలాంగుల పట్ల ప్రేమను చూపిన మూల్పూరి సాయి కళ్యాణిని పలువురు అభినందించారు. ఈ వేడుకల్లో హనుమాన్ జంక్షన్ టౌన్ టీడీపీ అధ్యక్షులు అట్లూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి గార్లపాటి రాజేశ్వరరావు, తెలుగు మహిళ కృష్ణా జిల్లా అధికార ప్రతినిధి వడిల్లి లక్ష్మీ, ఏలూరు జిల్లా తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు వడ్డీ వాసవి, టీడీపీ నాయకులు వల్లభనేని నాగమణి, యలమంచిలి వెంకటేశ్వరరావు, కాకుల శ్రీను, చెరుకూరి రాము, దయాల రాజీవకాంత్, పలగాని దుర్గ, చెరుకూరి హరికృష్ణ, బొడిచర్ల స్వామి, విశ్రాంతరావు, చేబత్తిన వంశి, చేబత్తిన సుజాత, సత్తార్, తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలపై పడతడికలో అవగాహన సదస్సు



**కృత్తివెన్ను,నవంబర్ 29 (వార్తాప్రభ) :** బంటుమిల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని కృత్తి వెన్ను మండలంలో పడతడికలో గల న్యూ ఆరిజిన్ సేఫ్ హోమ్ నందు మరియు పోడు హై స్కూల్ నందు బాల్య వివాహాలపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాల్య వివాహాలు చేసుకోవడం వల్ల వచ్చే అనర్థాల గురించి బి శ్యామల గౌరీ తెలియజేశారు. డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ నుంచి బి కిషోర్ పిల్లల అక్రమ రవాణా గురించి తెలియపరిచారు. పిల్లలు త్వరగా చెడు విషయాలు పట్ల ఆకర్షితులు అవుతారని అలా ఆకర్షితులు అవడం వల్ల జీవితం నాశనం అవుతుందని చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది సూరిబాబు వివరించారు.వన్ స్టాప్ సెంటర్ తరపున ఎస్ శిరీష మాట్లాడుతూ పిల్లలకు ఎటువంటి సమస్యలు వచ్చినా హెల్ప్ లైన్స్ 1098 మరియు 112 కి కాల్ చేసి వారి ఇబ్బందులు తెలియపరచల్సి ందిగా కోరారు. ఈ కార్యక్రమంలో పోడు హైస్కూల్ హెచ్ఎం, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, న్యూ ఆరిజిన్ సేవ్ హోమ్ చైర్మన్ ఎస్తేరు రాణి ఎంఎస్ కే దుర్గ భవాని అంగన్వాడి కార్యకర్తలైన లక్ష్మీ,మార్గరేట్, కనకదుర్గ మరియు కిశోర బాలికలు బాలురు పాల్గొన్నారు.

# అక్రమ కేసు కొట్టివేత..

**వీరులపాడు,నవంబర్ 29 (వార్తాప్రభ) :** గత నియోజకవర్గ వైకాపా నాయకుల ఆదేశాలతో వీరులపాడు మండల తెదేపా సీనియర్ నాయకుడు గురిజాల అజయ్ కుమార్ పై అక్రమంగా బనాయించిన చెట్టు నరికివేత కేసును శుక్రవారం నందిగామ కోర్టు కొట్టివేసింది. నాటి వైకాపా నాయకులు కక్షా పూరితంగా అజయ్ కుమార్ పై అనేక అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేశారు. అయినప్పటికి వైకాపా బెదిరింపులకు భయపడకుండా తెదేపా బలోపేతం కోసం అజయ్ కుమార్ నిరంతరం కృషి చేస్తూ, తనపై పెట్టిన అక్రమ కేసులను న్యాయస్థానం లో ఎదుర్కొన్నారు. అక్రమ కేసు కొట్టివేయడంపై చౌటపల్లి గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

# జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైన గిద్దలూరు యువకుడు



**గిద్దలూరు,నవంబర్ 29 (వార్తాప్రభ) :** ప్రకాశం జిల్లా, గిద్దలూరు వాసి ఖ్వాజా రహీం జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికయ్యారు. చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయిన రహీం మేనమామ అయిన 12వ వార్డు మాజీ కౌన్సిలర్ అల్తాఫ్ సహకారంతో ప్రయోజకుడుగా మారాడు. హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీలో ఎల్.ఎల్.బి విద్యను రహీం అభ్యసించాడు. ఇటీవల పరీక్షలు రాసిన రహీం పరీక్షలో ఉత్తీర్ణత సాధించి జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికయ్యాడు. పలువురు రహీమ్ ని అభినందిస్తుండగా తన అభివృద్ధికి సహాయ సహకారాలు అందించిన మేనమామతో పాటు కుటుంబ సభ్యులకు రుణపడి ఉంటానని అన్నారు.

# రైతుల హృదయ స్పందన కాంగ్రెస్ ప్రభుత్వం!!

- గొప్ప మనసున్న సీఎం రేవంత్ రెడ్డి
- సన్నలకు 500రూ బోనస్ ఇస్తున్న కాంగ్రెస్
- రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్



**పెద్దపల్లి/ అంతర్గాం:నవంబర్ 29 (వార్తాప్రభ ప్రతినిధి)**రైతుల హృదయ స్పందన కాంగ్రెస్ ప్రభుత్వం అని కొనియాడారు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్. ఈ మేరకు శుక్రవారం స్థానిక నియోజకవర్గం పరిధిలోని అంతర్గాం మండలం గోలివాడ గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..... రైతుల బాధను అర్థం చేసుకున్న మనసున్న సీఎం రేవంత్ రెడ్డి అని, అందుకే రైతుల రుణమాఫీ చేసి వారి కళ్ళల్లో ఆనందం నింపారు అని అన్నారు. సన్నలకు 500రూ బోనస్ ఇస్తున్న కాంగ్రెస్ సర్కార్ రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తుంది అని తెలిపారు. తరుగు పేరిట రైతులను మోసం చేస్తే సంబంధీకులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# అభివృద్ధిలో నో కాంప్రమైజ్!!

**ప్రజా సమస్యలకు అతి తక్కువ సమయంలోనే పరిష్కారం**
**రామగుండంలో కాంగ్రెస్ ప్రజా పాలన చరిత్ర సృష్టిస్తుంది**
**రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్**



**పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 29 (వార్తాప్రభ ప్రతినిధి)** అభివృద్ధిలో నో కాంప్రమైజ్ అని స్పష్టం చేశారు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్. ఈ మేరకు శుక్రవారం 39వ డివిజన్ ప్రజలను క్యాంప్ కార్యాలయంలో కలుసుకున్న ఎమ్మెల్యే వారికి పూర్తి భరోసాని ఇచ్చారు. డివిజన్లో నెలకొన్న సమస్యలను కాంగ్రెస్ నాయకులు వివరించగా ప్రజా సమస్యలకు అతి తక్కువ సమయంలోనే పరిష్కారం చూపెడతానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రామగుండంలో కాంగ్రెస్ ప్రజా పాలన చరిత్ర సృష్టిస్తుంది అని తెలిపారు.

# కాప్రా జిల్లా పరిషత్ హైస్కూల్ లో విద్యార్థులకు పౌష్టిక ఆహారం

**విద్యార్థులతో కలిసి భోజనం చేసిన -తోటకూర శ్రీకాంత్**



**కాప్రా, నవంబర్ 29 :(వార్తా ప్రభ)** కాప్రా జిల్లా పరిషత్ హైస్కూల్ లో మధ్యాహ్న భోజనం పథకంలో భాగంగా విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందిస్తున్నారని కాంగ్రెస్ ఎస్ సి సెల్ గ్రేటర్ కన్వీనర్ తోటకూర శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం మధ్యాహ్న భోజన సమయంలో స్కూల్ ను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా విద్యార్థులకు సరిపడా అన్నం, కూరలు వడ్డిస్తున్నారని వివరించారు. నాణ్యమైన బియ్యం, కాయగూరలతో విద్యార్థులకు ప్రతిరోజు భోజనం వడ్డిస్తున్నట్లు అక్కడ సిబ్బంది తెలిపారని ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని సూచించినట్లు తెలిపారు. మధ్యాహ్నం భోజన్నానీ తరచూ ఉపాధ్యాయులు పర్యవేక్షించాలని సూచించారు. శుభ్రమైన వాతావరణం లో వంట రూమ్ ను ఉంచినట్లు ఆయన తెలిపారు.

## ఆయుష్ ఉచిత యోగా శిక్షణ తరగతులు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి - పీసరి కృష్ణారెడ్డి



**దుండిగల్ నవంబర్ 29 (వార్తాప్రభ) :** బీజేపీ నాయకులు పీసరి కృష్ణారెడ్డి, ఆయుష్ హోమి యోపతి హెల్త్ అధికారులు డా లలిత, డా పి రాజ్ మోహన్ సంయుక్తంగా శుక్రవారం ఆయుష్ యోగ శిక్షకుల పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. బీజేపీ నాయకులు పీసరి కృష్ణారెడ్డి మాట్లాడుతూ.... నరేంద్ర మోడీ దేశానికి ప్రధానమంత్రి అయిన తరువాత జూన్ 21న ప్రపంచ యోగ దినోత్సవంగా ఏర్పాటు చేయడం ప్రపంచ స్థాయిలో యోగకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావడం భారతీయులుగా ప్రతి ఒక్కరు ఎంతో గర్వించదగ్గ విషయమని ప్రస్తుతం మారిన వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ప్రతి మనిషి ప్రతిరోజు తప్పనిసరి యోగ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని. కావున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్త%శీ%గా నిర్వహిస్తున్న ఆయుష్ పథకం ద్వారా ప్రజలకు ఉచితంగా యోగ శిక్షణ తరగతులు లను ఏర్పాటుకు బౌరంపేట ఆయుష్ హోమియోపతి ద్వారా ఇద్దరు యోగ శిక్షకులను ప్రభుత్వం కేటాయించడం జరిగిందని, కావున ఈ యొక్క అవకాశాన్ని బౌరంపేట్ గ్రామ ప్రజలు అందరు సద్వినియోగం చేసుకోవాలని, నేటి నుండి ఇద్దరు యోగ టీచర్లు శిరీష, సాయికృష్ణ అందుబాటులో ఉంటారని తెలిపారు. ఎలాంటి ఆరోగ్య సమస్య ఉన్నా యోగా తో నయం అవుతుందని వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరు పాల్గొనవచ్చుని కావున ప్రజా ప్రతినిధులు డ్వాక్రా మహిళా గ్రూప్ సభ్యులు ప్రత్యేకంగా ఈ సమాచారం పెద్దలు వృద్ధులకు మహిళలకు తెలియజేయాలని కోరారు. కార్యక్రమం లో యోగ శిక్షకులు శిరీష,డి సాయికృష్ణ బీజేపీ నాయకులు నల్ల రామచంద్రరెడ్డి, సరుగారి సత్తిరెడ్డి, గోనె మల్లారెడ్డి, ఆర్ నర్సింహా చారి, డి ప్రభాకర్ రెడ్డి, కమ్మరి రమేష్ చారి, నల్ల రాజిరెడ్డి, కొమ్ము ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు హపానాస్త్రం

- పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి



**తొర్రూరు నవంబర్ 29 (వార్తా ప్రభ )**ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు హపానాస్త్రం అని పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు. శుక్రవారం తొర్రూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ, పేద ప్రజలు అనారోగ్య పాలైనప్పుడు మెరుగైనా చికిత్స కోసం ప్రవేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకున్న నిరుపేద కుటుంబాలకు చేయూతనందించడానికి ముఖ్యమంత్రి సహాయ నిధిని ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె అన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూరు మండలం,రాయపర్తి, పెద్దవంగర, మండలాలకు చెందిన వివిధ గ్రామాలోని 163 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన సుమారు 56,లక్షల 42, వేల 500 రూ,, విలువగల ఛేక్కులను లబ్ధిదారులకు అందించడం జరిగిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తున్నారని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే సాధ్యమని తెలిపారు. ఎవరు ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవలసిన పనిలేదని, మాటల ప్రభుత్వం కాదు కాంగ్రెస్ చేతల ప్రభుత్వం అని, ఆమె తెలిపారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఆరు నూరైనా అమలు చేసి తీరుతామని ఆమె అన్నారు. రాష్ట్రంలో ఉన్న పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, దాన్ని దృష్టిలో ఉంచుకొని పెద్ద మొత్తంలో రాష్ట్ర వ్యాప్తంగా సీఎం ఆర్ఎఫ్ చెక్కులను అందించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనిరుపేదల అభివృద్ధియే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలకు రూపకల్పన చేసి అమలు చేస్తున్నామని తెలిపారు, రాబోయే రోజుల్లో అనేక సంక్షేమాలు పథకాలు చేపట్టబోతున్నమని తెలిపారు.సంక్షేమ పథకాలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుందని,అప్లికేషన్ గడువును ఆరు నెలల నుండి సంవత్సరానికి పెంచడం జరిగిందని తెలిపారు, నియోజకవర్గంలో ప్రజలు ప్రమాదాల బారిన ఎవరైనా పడితే,తమ దృష్టికి తీసుకురావాలని, ప్రజలందరికీ సీఎంఆర్ఆఫ్ అప్లికేషన్లపై అవగాహన కల్పించాలని కార్యకర్తలకు నాయకులకు ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, తొర్రూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హనుమండ్ల తిరుపతిరెడ్డి బ్లాక్ అధ్యక్షులు ఆమ్యా నాయక్, తొర్రూరు మండల అధ్యక్షులు సుంచు సంతోష్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్ రాయపర్తి మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, పెద్ద వంగర మండల అధ్యక్షులు ముద్దసాని సురేష్, సీనియర్ నాయకులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు, పార్టీ ముఖ్య నాయకులు, గ్రామపార్టీ అధ్యక్షులు, ఎన్నం సోమిరెడ్డి యూత్ కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు, తదితరులు, పాల్గొన్నారు.

# ఎస్సీ కార్పొరేషన్ ఈ డి ఉపేందర్ కు ఘన సన్మానం

**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 29 (వార్తాప్రభ ప్రతినిధి)** లక్ష్మీదేవి పల్లి, షెడ్యూల్డ్ కులాల జిల్లా కార్పొరేషన్ కు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా రాగ ఉపేందర్ నూతనంగా నియమించడం పట్ల షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి ఎస్ సి హెచ్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ రాష్ట్ర కమిటీ తరఫున హర్షం వ్యక్తం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కు ఈ డి గ నియమితులైన రాగ ఉపేందర్ ను శాలవతో సత్కరించి పూల బొకేతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బొమ్మెర శ్రీనివాస్ మాట్లాడుతూ.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దళితవాడల అభివృద్ధి పై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి విద్య,ఉద్యోగం,ఉపాధి,సంక్షేమ అభివృద్ధి దిశగా ప్రభుత్వం కృషితో చేయాలని కోరారు. పాలన సౌలభ్యం కోసం ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాల అభివృద్ధి అంధకారంలో నెట్టివేయబడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో దళిత బంధు పథకం పేరు తో దళితులను నిరాశకు గురి చేశారని విమర్శించారు.కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడి పది నెలలు గడిచిన తెలంగాణ రాష్ట్రం క్యాబినెట్లో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి లేకపోవడం బాధాకరమని అన్నారు.కాంగ్రెస్



ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలతోపాటు దళితుల అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన అంబేద్కర్ అభయహస్థం రూ 12 లక్షల పథకాన్ని వెంటనే నిధులు విడుదల చేసి నిరుద్యోగులను, నిరుపేదలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర సీనియర్ నాయకులు గోడ్ల మోహన్ రావు,దాసరి యాకయ్య,సలిగంటి కొమరయ్య, కొత్తపల్లి శ్రీనివాస్,ఎనగంటి శ్రీనివాస్,కండే చిరంజీవి,గుర్రం అజయ్,తగరం బాలు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు పండుగ సభను జయప్రదం చేయండి

- తొర్రూరు వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ హనుమండ్ల తిరుపతి రెడ్డి



**తొర్రూరు,నవంబర్ 29(వార్తా ప్రభ)** రాష్ట ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పరిపాలన విజయోత్సవాల్లో భాగంగా మహబూబ్ నగర్ జిల్లా అమిస్తాపూర్ లో ఈ నెల 30న నిర్వహించే రైతు పండుగ, రైతు భారీ బహిరంగ సభను తొర్రూరు మండలం లోని పలు గ్రామాల నుండి రైతులు ఆధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమండ్ల తిరుపతి రెడ్డి పిలుపనిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ ఈ నేల 30 న జరిగే బహిరంగ సభకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి హాజరవుతున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి గడిచిన ఏడాది పాలనలోనే రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడ లేని విధంగా వ్యవసాయ రంగానికి అధిక మొత్తం నిధులు కేటాయించిందన్నారు. ముఖ్యంగా రైతు రుణ మాఫీతో రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో కనీసం 30 వేల మంది నుంచి 40 వేల మంది రైతులు లబ్ది పొందారన్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు సీఎం రేవంత్ రెడ్డి రైతుల సంక్షేమ కోసం కృషి చేస్తున్నాడని పేర్కొన్నారు.కావున రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రైతులకు పెద్ద ఎత్తున చేకూరిన ప్రయోజనాలకు సంబంధించిన అంశాలు,వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునిక మార్పులు,ఆదర్శ రైతుల ప్రసంగాలు,ఈ రైతు సదస్సులో ప్రధాన అంశాలుగా ఉంటాయన్నారు.ఈ సభకు రైతులు అధిక సంఖ్యలో పాల్గొనీ విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు కాందాడి అచ్చిరెడ్డి, కంచర్ల వెంకటాచార్యులు, బానోత్ గోపాల్, సంధ్యారాణి భాస్కర్ రెడ్డి, సూపర్వైజర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మౌళిక సదుపాయాల కల్పనలో ఏ చిన్న సమస్య వచ్చినా తనను సంప్రదిస్తే పరిష్కరిస్తా

-కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి,నవంబర్ 29 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి డివిజన్ లోగల నెహ్రూ నగర్,గోపినగర్ లలో నూతనంగా చేపట్టిన డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులు మరియు తదితర సమస్యలపై ఎలక్ట్రికల్ బృందం,హెచ్ఎం డబ్ల్యూఎస్,ఎస్.బి, జిహెచ్ఎంసి సంబంధిత అధికారులతో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పర్యటించి పరిశీలించారు.ఈ సందర్భంగా స్థానిక వాసులు కార్పొరేటర్ కి పలు సమస్యలను వివరించగా ఏ చిన్న సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ పరిష్కరిస్తానని అన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..గోపి నగర్, నెహ్రూ నగర్ లలో సీసీ రోడ్లు దాదాపుగా పూర్తవ్వగా మిగిలిన చోట్ల ఎమ్మెల్యే తో,అధికారులతో చర్చించి త్వరలోనే సీసీ రోడ్డు పనులు ప్రారంభించి పూర్తి చేయిస్తానని తెలిపారు.డివిజన్ సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నట్టు తెలిపారు. ప్రాధాన్యత క్రమంలో కాలనీల వారిగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. డ్రైనేజీ,సీసీ రోడ్డు పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ప్రజలకు ఇబ్బంది కలగకుండా త్వరితగతిన పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. రోడ్డుకు అడ్డుగా ఉన్న ఎలక్ట్రికల్ స్తంభాలను తొలగించి క్రమపద్ధతిగా ఏర్పాటు చేసి, కరెంట్ వైర్లను ఇండ్లపై వేలాడకుండా సరైన విధంగా సమకూర్చాలని ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ వారికి కార్పొరేటర్ ఆదేశించారు. స్థానికవాసులు సీసీ రోడ్డు వేసే సమయంలో సంబంధిత అధికారులకు వారి బృందానికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ సెక్షన్ ఏఈ భాస్కర్,ఎలక్ట్రికల్ నల్లగండ్ల సెక్షన్ లైన్ ఇన్స్పెక్టర్ శ్యామ్, కాన్స్టిట్యూన్సీ జనరల్ సెక్రటరీ యాదా గౌడ్,మాజీ కౌన్సిలర్ రాజేశ్వరమ్మ,ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్,వార్డ్ మెంబర్ పర్వీన్ బేగం,కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్,గోపి నగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, నెహ్రూ నగర్ యూత్ ప్రెసిడెంట్ గఫ్ఫర్,బాపునగర్ హనుమాన్ యూత్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్ ముదిరాజ్,నర్సింహా, మహేందర్ సింగ్,దస్తగిర్, తుకారామ్,షైక్ రాజాక్,గఫుర్, సాయి కిరణ్ గౌడ్,రంజిత్, యాకయ్య,మల్లేశం,ఉపేందర్, శంకర్ సింగ్,సర్వేష్ ,విజయ్, హరీష్,ఫక్రుద్దీన్,రమేష్,రవి, రియాజ్,ఖాజా,ఇజాజ్, ఇలియాజ్ మహిళలు దివ్య, నిరూప,గౌసియా బేగం,మేరీ, పుష్ప,అనుపమ స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# "ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా" సూరారం రాజు



**అడ్డగూడూరు: నవంబర్ 29 (వార్త ప్రభ)**యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా సూరారం రాజు నియమితులయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎం ఎస్ పి ఉమ్మడి నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్ కందుకూరి సోమన్న మాదిగ, నల్గొండ జిల్లా కోఆర్డినేటర్ బోడ సునీల్ మాదిగ హాజరై మాట్లాడుతూ .. ఎస్సీ వర్గీకరణ దేశంలోనే మొట్ట మొదటిగా తెలంగాణలో అమలు చేస్తామని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన రేవంత్ రెడ్డి వర్గీకరణ ఆలస్యం ఎందుకు చేస్తున్నాడో మాదిగ జాతికి సమాధానం చెప్పలని డిమాండ్ చేస్తున్నామని, ఎస్సీ వర్గీకరణ త్వరగా అమలు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం పై ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని బలపేతం చేస్తూ యుద్ధానికి సిద్ధం కావాలని ఎమ్మార్పీఎస్ నూతన మండల కమిటీని ఎన్నిక చేయడం జరిగిందని అన్నారు. అధికారి ప్రతినిధిగా పనుమటి సతీష్, ప్రధాన కార్యదర్శిగా బాలెంల నరేష్, ఉపాధ్యక్షులుగా జానీ, కార్యదర్శి గా రాకేష్ లోనే ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నల్ల చంద్ర స్వామి, బోడ యాదగిరి, గూడెపు బాలకృష్ణ,దర్శనాల సతీష్, బాలెంల మహేందర్, నిర్మల వెంకటేశ్వర్లు, మందుల వెంకటేష్, గూడెపు హరికృష్ణ, ముక్కెర్ల సైదులు, సూరన్న నవీన్, జీవన్, సునీల్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

వార్తా ప్రభ

# హైదరాబాద్

## రైట్... రైట్... అరుణాచలం!!

**మార్గశిర మాసంలో ఆర్టీసీ ప్రత్యేక ఆఫర్**
**ఇతర బస్సు సర్వీసులను వినియోగించుకోండి**
**గోదావరిఖని ఆర్టీసీ డిపో మేనేజర్ నాగభూషణం**

**పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 29 (వార్తాప్రభ ప్రతినిధి)** రైట్... రైట్... అరుణాచలం అంటూ కండక్టర్ విజిల్ వేసి మరి పిలుస్తున్నాడు. వివరాల్లోకి వెళితే.... గోదావరిఖని ఆర్టీసీ డిపో మేనేజర్ నాగభూషణం తన కార్యాలయం నుండి శుక్రవారం పత్రికా ప్రకటనలో వివిధ బస్సు సర్వీసుల గురించి వివరాలను వెల్లడించారు. డిసెంబర్ 13వ తేదీన ప్రారంభమవుతున్న అరుణాచలం బస్సు మార్గశిర మాసంలో ఆర్టీసీ ప్రత్యేక ఆఫర్ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. భక్తులు, ప్రయాణికులు సదవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రకటనలో తెలిపారు. ఎటువంటి దైవ క్షేత్రాలకు వెళ్లాలనుకున్న ప్రయాణికులకు బస్సు సర్వీసులు ఏర్పాటు చేస్తామని తెలిపారు.అద్దె ప్రాతిపదికన పెళ్లిళ్లు, శుభకార్యాలకు సైతం బస్సులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఇతర వివరాల కోసం 9441335701, 7382847427, 9908138036 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

## తెలంగాణ రైతుల కలల పండుగ సభకు భారీ ఎత్తున బయలుదేరిన కీసర రైతాంగం..



**కీసర, నవంబర్, 29:(వార్తా ప్రభ)** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా రైతు వేదిక కీసర క్లస్టర్ నుండి బయలుదేరిన ఆకుపచ్చని తెలంగాణ రైతుల కలల పండుగ సభకుకు భారీ ఎత్తున బయలుదేరిన కీసర రైతాంగం ఈ కార్యక్రమానికి మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మల నర్సింగ్ యాదవ్, మరియు వైస్ చైర్మన్ విటల్ నాయక్, డైరెక్టర్లు ఈగ శ్వేత రాజు ముదిరాజ్, బత్తుల వేణుగోపాల్, మరియు అల్లం పూర్ణ యాదవ్, మరియు కీసర మండల్ ఏ ఓ ఆఫీసర్ మాధవి, కీసర మండల్ రైతులు ఎం. జంగయ్య యాదవ్, పి. దయానంద్ గౌడ్, కె. రఘుపతి రెడ్డి, ఎం. మల్లేష్ యాదవ్, ఎం. లక్ష్మయ్య యాదవ్, దాసరి మండలం దాసరి లచ్చాలు, చిలుక లక్ష్మి, మంత్రాల సుశీల శివారెడ్డి ఎన్. రామ్ రెడ్డి, ఎన్. బిక్షపతి, ఎం.పోచయ్య,

## పెద్ద ఎత్తున విజయవంతమైన బి.ఆర్.ఎస్. దీక్ష దివాస్ కార్యక్రమం



**శేరిలింగంపల్లి,నవంబర్ 29 (వార్తాప్రభ)**:దీక్షా దివాస్ సందర్భంగా శంషాబాద్ లోని రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి మహేశ్వరం శాసనసభ్యులు సబితా ఇంద్రా రెడ్డి,మాజీ మంత్రి మహ మూద్ అలీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు,మాజీ శాసనసభ్యులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన దీక్షా దివస్ కార్యక్రమం లో హాజరైన శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా.కార్యక్రమంలో భాగంగా ముందుగా తెలంగాణ తల్లి విగ్రహం మరియు అమరవీరుల స్తూపాలకు నివాళు లు అర్పించి,తెలంగాణ రాష్ట్ర జాతి పిత,తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు చిత్రపటానికి పాలాభిషేకం చేసి,బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరణ చేసుకోవడం జరిగింది.అనంతరం ఏర్పాటు చేసిన సభలో పాల్గొని తెలంగాణ రాష్ట్ర సాధన మరియు 10 సంవత్సరాల అధికారం లో మనం మన తెలంగాణ కు ఎం చేసుకున్నామో గుర్తుచేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో రంగా రెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు, బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, శ్రేయభిలాషులు పాల్గొన్నారు.

## కూకట్ పల్లి నుండి దీక్ష దివాస్ కు తరలిన బిఆర్ఎస్ శ్రేణులు.

**కూకట్ పల్లి,నవంబర్ 29(వార్తాప్రభ):**మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దీక్ష దివాస్ కార్యక్రమానికి తరలివెళ్లిన కూకట్ పల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు.శుక్రవారం రాష్ట్ర నలుమూలల నుండి బిఆర్ఎస్ కార్యకర్తలు తరలి రావడంతో కార్యకర్తలలో నూతన ఉత్తేజం నెలకొంది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ,సీనియర్ బిఆర్ ఎస్ నాయకులు టీ.నర్సింలు, పరమేష్ గౌడ్,ఎర్రన్న,శంకర్ సింగ్, రాములు, మహిళలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# ఎడిటోరియల్

## అమరావతి రాజధాని... ఎవరూ కదల్చకుండా బాబు మాస్టర్ ప్లాన్

ఏపీకి రాజధాని ఏది అంటే ఏమో అనేలా ఉండేది గత అయిదేళ్ల వైసీపీ ఏలుబడిలో పరిస్థితి. ఇలా ఎందుకు అంటే మూడు రాజధానులు అంటూ నాడు వైసీపీ ప్రభుత్వం చేసిన రాజకీయ విన్యాసం ఆ రేంజిలో ఉంది మరి అంటారు. ఆఖరికి రాజధాని ఏపీకి ఉందా లేదా అన్నది కూడా అర్థం కాకుండా పోయింది. అదొక జోక్ గా కూడా అంతా చెప్పుకునే విషాదంగా మారింది.నిజానికి ఎంతో చరిత్ర కలిగిన ఏపీకి రాజధాని లేకపోవడం దాని మీద కామెంట్స్ అన్నీ అయిదు కోట్ల ఏపీ జనాలను విపరీతంగా బాధించాయి. ఇది విభజన కంటే కూడా అతి పెద్ద గాయంగా మనసులను కలచివేసింది. అందుకే 2024లో వైసీపీకి దిమ్మదిరిగేలా తీర్పు ఇచ్చారు. కూటమికి చరిత్రలో నిలిచిపోయేలా 164 సీట్లను కట్టబెట్టి ఏలుకోమని భారీ చాన్స్ ఇచ్చారు.ఇదిలా ఉంటే 2014లో విభజన ఏపీలో తొలిసారి సీఎం గా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు చాలా దూరదృష్టిలో అమరావతి రాజధాని నిర్మాణానికి తలపెట్టారు. ప్రపంచ రాజధానిగా చేయాలని అనుకున్నారు. గొప్ప గొప్ప డిజైన్లు వేయించారు. నవ నగరాల నిర్మాణం అని కూడా ప్రతిపాదించారు. పేరెన్నిక గన్న ప్రఖ్యాత సంస్థలను అమరావతి రాజధానికి రప్పించి పెట్టుబడులు పెట్టించారు. వారికి భూ కేటాయింపులు చేశారు. అన్నీ అనుకున్నట్లుగా జరిగే ఈ పాటికి అమరావతి ఒక రూపునకూ షేపునకూ వచ్చేది అని అంటున్నారు.అయితే 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం అమరావతి రాజధానిని కదపాలని చూసింది అన్న విమర్శలు ఎదుర్కొంది. అమరావతిని ఏమీ చేయడం లేదు అది శాసన రాజధానిగా ఉంటుందని వైసీపీ చెప్పినా అక్కడ తట్టెడు మట్టి వేసి ఏదైనా అభివృద్ధి పని తలపెట్టకపోవడంతో పాటు విశాఖను ఎగ్జిక్యూటివ్ కేపిటల్ అంటూ ప్రచారం చేయడం తో కథ రివర్స్ అయింది.పోనీ విశాఖలో ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ అయినా చేశారా అంటే అదీ లేదు. కర్నూల్ కి హై కోర్టు అన్నారు కానీ అక్కడ కూడా ఏమీ జరగలేదు. ఇలా మూడు ప్రాంతాల ప్రజల మనోభావాలతో వైసీపీ రాజకీయం చేసిందని ప్రత్యర్థి పార్టీలు చేసిన ప్రచారమే జనాగ్రహానికి కారణం కూడా అయింది. మొత్తానికి వైసీపీని ఘోరంగా మూడు ప్రాంతాలలోనూ ఓడించేశారు.ఇక కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తన తొలి ప్రాధాన్యత అమరావతి మీదనే ఉంచింది. అమరావతిలో గత అయిదేళ్ళలో అభివృద్ధి కానరాక అడవి మాదిరిగా అంతా తయారైంది. దాంతో జంగిల్ క్లియరెన్స్ కి అంతా సిద్ధం చేసింది. ఆ పనులు ప్రస్తుతం తుది దశకు చేరుకున్నాయి.మరో వైపు చూస్తే కేంద్రంలో ఎన్డీయే కూటమి మూడవసారి అధికారంలోకి రావడంలో కీలకమైన పాత్ర పోషించిన టీడీపీ తన పలుకుబడిని ఈ విధంగా వాడుకుని అమరావతికి ప్రపంచ బ్యాంక్ నుంచి 15 వేల కోట్ల నిధులను మంజూరు చేయించుకుంది. మరో వైపు వివిధ ఏజెన్సీల ద్వారా ఇంకో 12 వేల కోట్ల రూపాయలను కూడా నిధులను సేకరిస్తోంది.దాదాపుగా ముప్పయి వేల కోట్ల రూపాయల నిధులతో అమరావతి రాజధానిని 2027 నాటికల్లా ఒక షేప్ కు తీసుకురావాలని టీడీపీ కూటమి తలపోస్తోంది. ఇవన్నీ ఇలా ఉంటే అమరావతి రాజధాని అని కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ అయితే ఇప్పటిదాకా రిలీజ్ చేయలేదు. దాని మీద విశాఖకు చెందిన మాజీ ఐఏఎస్ అధికారి ఒకరు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ రాశారు. ఇక కూటమి ప్రభుత్వం కూడా ఈ విషయంలో అప్రమత్తంగానే ఉంది. అమరావతి ఏపీకి రాజధని అని గెజిట్ నోటిఫికేషన్ తెచ్చేందుకు ప్రయత్నాలు సాగుతున్నాయి. ఎన్డీయే ప్రభుత్వంలో టీడీపీ కూడా ఉన్నందువల్ల బీజేపీ చెవిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ విషయం వేశారు అని అంటున్నారు. దానికి కేంద్ర పెద్దలు కూడా సానుకూలంగా స్పందించారు అని అంటున్నారు.డిసెంబర్ నెలాఖరులోగా అమరావతి ఏపీకి రాజధాని అని కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ రిలీజ్ చేస్తుంది. అదే కనుక జరిగితే అమరావతికి అదే అతి పెద్ద రాజముద్ర గా ఉంటుంది అని అంటున్నారు. అమరావతి రాజధానిని ఇక మీద ఎవరు అధికారంలోకి వచ్చినా కదిపేందుకు వీలు ఉండదని అంటున్నారు.

## గురజాల ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆకుపాటి



**కనిగిరి నవంబర్ 29 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు మండల ఎంపీటీసీ సభ్యులు, ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ శుక్రవారం చిత్తూరు తెలుగుదేశం పార్టీ నాయకులు, చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్ మోహన్ రావు ను బెంగుళూరు లోని స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆకుపాటి వెంకటేష్ తన మిత్ర బృందంతో జగన్ మోహన్ రావును దుశ్యాలవతో సన్మానించారు. ఈ సందర్భంగా జగన్ మోహన్ రావు ఆకుపాటి వెంకటేష్ ను కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సహాయ సహకారాలతో ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షునిగా ఎన్నికైనందుకు అభినందించారు.

## అతిచిన్నది జీవితము




దిద్దుకుంటే జీవితము
తప్పుతుంది అవమానము
జరుగుతుంది అద్భుతము
అవుతుంది ఆదర్శము
జీవితమే బహుమానము
సృష్టిలోన అసమానము
సద్వినియోగమైతే!
మానవ జన్మ ధన్యమే!
అందమైన జీవితము
అత్యంత అపురూపము
జార విడిచుకున్నమా!
సరిచేయుట అసాధ్యము
నూరేళ్ళ జీవితాన్ని
పాడుచేసుకోరాదుజి
పనికిరాని పనులతో
మచ్చ తెచ్చుకోరాదు
జీవితాన క్రమశిక్షణ
లోపిస్తే దారుణము
కల్గియుంటే మాత్రము
అదే రక్షణ కవచము
అతిచిన్నది జీవితము
చేసుకో! మనోహరము
తెలుసుకో! పరమార్థము
కావాలోయ్! సార్థకము

**-గద్వాల సోమన్న,**
9966414580

## తీసిన కొద్దీ బయట పడుతున్న మురుగు కాలువలో సిల్ట్

### కొండ దిగువ శానిటరీ విధులు నరకమే



**విజయవాడ పశ్చిమ నవంబర్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని కొండ దిగువ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న శానిటరీ సిబ్బందికి నరకమే. కొండప్రాంతంలో మురుగు నీరంతా దిగువున ఉన్న సైడ్ కాలువల్లో వస్తుంది. పైనుంచి వస్తున్న చెత్తా చెదారం కిందున్న మురుగు కాలువల్లో మేట వేస్తోంది. కింద పేరుకుపోయిన సిల్ట్ తీయడానికి శానిటరీ సిబ్బందికి తలప్రాణం తోకకొస్తోంది. టన్ను లకొద్దీ సిల్ట్ బయటకు తీస్తున్న సిబ్బంది ఇబ్బందులు వర్ణాతీతం. శుక్రవారం ఉదయం 48 వ,డివిజనులో శానిటరీ ఇన్స్పెక్టర్ గుర్రం నరసింహారావు ఆధ్వర్యంలో శానిటరీ చిట్టినగర్ మెయిన్ రోడ్డు పక్కన రామచంద్రరావు బిర్యానీ పాయింట్ ఎదురుగా ఉన్న కొండ వైపున టన్నులకొద్దీ సిల్ట్ తోడారు. ఇలా వారానికి రెండుమూడు సార్లు సిల్ట్ తియ్యాల్సిన పరిస్థితి నెలకొంది.కొన్ని దశాబ్దాలుగా ఈ పరిస్థితి ఇలానే కొనసాగుతోంది.పరిష్కరించడానికి మార్గమే లేని జటిల సమస్యగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తంచేశారు.

## అక్రమాలకు, అవినీతికి తావు లేకుండా ప్రజల కు పూర్తి స్థాయిలో సేవలు

**● ముడా ఛైర్మన్ మట్ట ప్రసాద్ ● ముడా ఛైర్మన్ పదవి బిజెపి కార్యకర్తలకు అంకితం**



**మచిలీపట్నం నవంబర్ 29 (వార్తాప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం శుక్రవారం మచిలీపట్నం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ గా ప్రమాణ స్వీకారం అనంతరం మొదటిసారిగా ముడా కార్యాలయం లో బాధ్యతలు స్వీకరించారు. ముడా కార్యాలయం ఛైర్మన్ చాంబర్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం లో మచిలీపట్నం అర్బన్ డెవలప్మెంట్ ఛైర్మన్ మట్ట ప్రసాద్ మాట్లాడుతూ 2019 లో గత ప్రభుత్వ పాలకులు ముడా ను నిర్వీర్యం చేశారని, కొంతమంది వైసిపి ప్రభుత్వం లోని నాయకులు అవినీతి ,అక్రమాలకు పాల్పడ్డారని అన్నారు. ముడా భూములలో మట్టి దందా ను కొనసాగించి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసారన్నారు. మచిలీపట్నం ప్రాంత అభివృద్ధికి కీలకంగా ఉన్న ముడా అక్రమార్కుల చెర నుండి విముక్తి కలిగి కూటమి ప్రభుత్వం నూతన అధ్యాయం ప్రారంభించిందన్నారు. మచిలీపట్నం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ అభివృద్ధి కు కృషి చేసి కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు సమకూర్చి మూడాను అభివృద్ధి చేస్తానన్నారు.ముడా ఛైర్మన్ గా బాధ్యతలు అప్పగించినందుకు కూటమి నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు పురందేశ్వరి ,కేంద్ర నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.అక్రమాలకు అవినీతికి తావు లేకుండా ప్రజల కు పూర్తిస్థాయిలో పరిపాలన,సేవలను అందిస్తామని అన్నారు. ప్రజల కోసం ముడా కార్యాలయం తలుపులు ఎప్పుడు తెరిచి ఉంటాయని, ప్రజల విశ్వాసము అనుగుణంగా కార్యాలయం పనిచేస్తుందన్నారు. ముడా ఛైర్మన్ పదవినీ బిజెపి కార్యకర్తలకు అంకితం ఇచ్చారు.పరిపాల సౌలభ్యం కోసం సాంకేతికతను ఉపయోగించి ప్రజలకు సేవలు అందిస్తామన్నారు. అధికారులతో చర్చలు జరిపి బిల్డింగ్ ప్లాన్, లేఅవుట్ ప్లాన్లు అప్లై చేసుకున్న 24 గంటల్లోపే సేవలు పొందే విధంగా త్వరలోనే ఆన్లైన్ సేవలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పంతం గజేంద్ర, బీసీ సెల్ విభాగం, బిజెపి మోర్చా విభాగం సభ్యులు, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గురుకులంలో మహిళా సాధికారికత - బాలల అభివృద్ధి పై అవగాహన






**చేజర్ల నవంబరు 29 (వార్తాప్రభ)** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల ఆదురుపల్లి చేజర్ల మండలంలో మహిళా సాధికారత మరియు బాలల అభివృద్ధి పై అవగాహన కార్యక్రమం. నెల్లూరు తేదీ 29-11-2024 న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల ఆదురుపల్లి చేజర్ల మండలంలో మహిళా సాధికారత మరియు బాలల అభివృద్ధి పై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. స్త్రీ మరియు శిశు సంక్షేమ సాధికారత శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీమతి బి.హేన సుజన సూచనలు మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం బేటి బచావో బేటి పడావో బాల్య వివాహాలు అరికట్టడం బ్యాడ్ టచ్ గుడ్ టచ్ రక్తహీనత వలన కలిగే నష్టాల గురించి తెలియపరి చాము.సఖి వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది బాలవివాహాల నిరోధక చట్టం 2006 గురించి వివరణ సమావేశం నిర్వహించారు. మహిళలకు మరియు పిల్లలకు అందుబాటులో చైల్డ్ అండ్ ఉమెన్ హెల్ప్ లైన్ నెంబర్స్ గురించి 1098,181,112 ఉన్న చట్టపరమైన రక్షణలో మరి సహాయ వ్యవస్థలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఐదవ తరగతి నుంచి పదవ తరగతి విద్యార్థులు మరియు ప్రిన్సిపల్ శైలజ కుమారి టీచర్స్ నాగలలిత పి.గజలక్ష్మి సఖి వన్ స్టాప్ సెంటర్ నుంచి పారా లీగల్ ఎన్.ప్రశాంతి సోషల్ కౌన్సిలర్ టి. కమల కేస్ వర్కర్ జి.సాధన ఐసిడిఎస్ సీడీపీఓ పి. సునీలత అంగన్వాడీ టీచర్స్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మానవత్వాన్ని పంచుకున్న ఈస్ట్ ట్రాఫిక్ పోలీసులు....

### ట్రాఫిక్ పోలీసుల తడాకేంటో నిరూపించిన వైనం....







**గుంటూరు నవంబర్ 29 (వార్తాప్రభ ప్రతినిధి) :-** ఈస్ట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల ఇటుకలు బట్టీల రోడ్డు అనగా శ్మాశానాల రోడ్డులో ముస్లింల ఖబరస్థాన్ తో పాటు హిందువుల పితృవనం వెరసి ఒకే చోట ఎదురుబళ్ళుగా ఉన్న రోడ్డు అంతయును వర్తకులు ఆక్రమించుకోవటం మూలంగా తుదిశ్వాస విడిచిన మనిషికి వారి వారి సంప్రదాయ పద్ధతిలో కడసారి అంతిమ సంస్కారాలు నిర్వహించే క్రమంలో ప్రజలు నానా అవస్థలకు లోనౌతున్నారన్న విషయాన్ని ఈస్ట్ ట్రాఫిక్ పోలీసుల దృష్టికి రావటంతో ఆఘమేఘాల పై స్పందించిన ఈస్ట్ ట్రాఫిక్ సి.ఐ ఆకుల అశోక్ కుమార్ తమ సిబ్బందితో ఆక్రమణకు గురై మూసుకుపోయిన శ్మశానాల రోడ్డు మొత్తాన్ని యుద్ధప్రాతిపదికన తొలగింపచేయించి దివికెగిసిన మనిషికి అంతిమ సంస్కారాలు నిర్వహించుకొనేందుకు పాతగుంటూరు శ్మశానాల రోడ్డులోని ఆక్రమణలను నిర్మొహమాటంగా తమ ట్రాఫిక్ విధుల కర్తవ్యాన్ని మేటిగా నిర్వర్తించి అడ్డంకులను తొలగిస్తూ విశేష కృషితో పంబరేకొడుతున్న దృశ్య మాలికను చూసిన స్థానిక ప్రజలు గర్వపడుతూ ట్రాఫిక్ పోలీసులు తలుసుకుంటే సాధ్యం కానిది ఏముందంటూ ఈస్ట్ ట్రాఫిక్ పోలీసు లను శభాష్ అంటూ కీర్తించటమే కాకుండా ఆ సర్వేశ్వరుని ఆశీస్సులతో ఎల్లకాలం చల్లగా వర్ధిల్లాలని కోరుకొంటున్నారు.

## ముత్యాల వారి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు డాక్టర్ ఉగ్ర, గురజాల



**కనిగిరి నవంబర్ 29 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం సిఎస్ పురం మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ జెడ్పిటిసి సభ్యులు ముత్యాల సుబ్బారెడ్డి ధర్మపత్ని లక్ష్మీదేవి లు శుక్రవారం బెంగుళూరులోని నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, చిత్తూరు టిడిపి నాయకులు, శాసనసభ్యులు గురజాల జగన్ మోహన్ నాయుడు పాల్గొని ముత్యాల సుబ్బారెడ్డి దంపతులకు అభినందనలు తెలిపారు, ఈ సందర్భంగా డాక్టర్ ఉగ్ర, గురజాల సుబ్బారెడ్డి దంపతులకు సీతారాముల కళ్యాణం మేమొంటో ను బహుకరించారు. ఈ కార్యక్రమంలో పామూరు, సిఎస్ పురం మాజీ సింగిల్ విండో అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, బోయిళ్ళ నారాయణరెడ్డి, సాని కొమ్ము విజయభాస్కర్ రెడ్డి, ముత్యాల రమణారెడ్డి, ముడియాల లింగారెడ్డి, తోడేటి అల్లూరయ్య, చిట్టి బోయిన వెంకటేశ్వర్లు, పాలకొల్లు వెంకటేశ్వర రెడ్డి బంధుమిత్రులు శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో పాల్గొని ముత్యాల సుబ్బారెడ్డి దంపతులకు అభినందనలు తెలిపారు.

## డిసెంబర్ 2 నుండి జనవరి 9 వరకూ ఇగ్నో పరీక్షలు ప్రారంభం

**విజయవాడ పశ్చిమ నవంబర్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో) నిర్వహించే డిసెంబర్ 2024 టర్మ్ఎండ్ పరీక్షలు డిసెంబర్ 2, 2024 నుండి జనవరి 9, 2025 వరకు జరుగుతాయని ఇగ్నోప్రాంతీయకేంద్రం సీనియర్ రీజనల్ డైరెక్టర్ డాక్టర్ దోనెపూడి రామాంజనేయ శర్మ శుక్రవారం ఒకప్రకటనలో పేర్కొన్నారు. విజయవాడ ప్రాంతీయకేంద్రం పరిధిలో 6 పరీక్షా కేంద్రాలను విజయవాడ,గుంటూరు, నెల్లూరు, తిరుపతి, కర్నూల్, మరియు అనంతపురం లలో ఏర్పాటు చేశామన్నారు. అర్హులైనఅభ్యర్థులందరికీ హాల్ టికెట్స్ ఇగ్నో వెబ్ సైట్ నందు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అభ్యర్థులుహాల్ టికెట్స్ ని ఇగ్నో విశ్వవిద్యాలయపు వెబ్ సైట్ నుండి డౌన్ లోడ్‌చేసుకోవచ్చున్నారు. ప్రాక్టికల్ పరీక్షలకు సంబందించి అభ్యర్థులు తమతమ అధ్యయన కేంద్రాలను థియరీపరీక్షల అనంతరం సంప్రదించాలని డాక్టర్ డి.ఆర్. శర్మ పేర్కొన్నారు. ఇతర వివరాలకు కొత్తపేటలోనిహిందూ హైస్కూల్ ప్రాంగణంలో గల ఇగ్నో ప్రాంతీయ కేంద్రాన్ని స్వయంగా / ఈ మెయిల్ ద్వారా గాని లేదా 0866-2565253 ఫోన్ నెంబర్ ద్వారా సంప్రతించవచ్చని తెలియచేసారు.

## శ్రీ కనకదుర్గమ్మ సన్నిధిలో అన్నదానానికి రూ 1 లక్ష విరాళం అందజేత



**విజయవాడ పశ్చిమ నవంబర్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రిపై సమ్మెట వారి వీధి, వన్ టౌన్, విజయవాడకు చెందిన దాత పల్లపోతు వెంకట శ్రీనివాస రావు శ్రీ అమ్మవారి దేవస్థానంలో జరుగు నిత్య అన్నదానం నిమిత్తం 1,00,000/- లు ఆలయ అధికారులను కలిసి చెక్కు రూపములో విరాళముగా అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ అధికారులు దాతకు అమ్మవారి దర్శనం కల్పించి, వేదపండితులుచే వీరికి వేదార్వచనం చేయించగా డిప్యూటీ ఈవో అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదం మరియు చిత్రపటం అందజేశారు.

## విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించండి-ఏఈ లిఖిత్ రెడ్డి



**చేజర్ల నవంబరు 29 (వార్తాప్రభ)** మండలంలోని ఆదురుపల్లి లో విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించమని విద్యుత్ శాఖ ఏ.ఈ లిఖిత్ రెడ్డి గ్రామస్తుల ను కోరారు.ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి తిరిగి స్కానర్ ద్వారా విద్యుత్ బిల్లులను చెల్లించే విధానం తెలియజేశారు.పాత బకాయిలు ఉన్న వారి వద్ద విద్యుత్ బిల్లులు కట్టించారు.ఈ కార్యక్రమంలో ఏ.ఈ లిఖిత్ రెడ్డి లైన్ మెన్ విద్యుత్ శాఖ సిబ్బంది నెల్లూరు డివిజన్ ఆఫీసు నుండి బకాయిలు వసూలు నిమిత్తం వచ్చిన ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

## బెజవాడ కనకదుర్గమ్మ కి 11 గ్రాముల బంగారు నత్తు బహుకరణ



**విజయవాడ పశ్చిమ నవంబర్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రిపై శుక్రవారం పి వి టీ మార్కెట్, కొత్తపేట, హైదరాబాద్ లోని శ్రీధర్ శారీ హౌస్ కు చెందిన బొడ్డు శ్రీధర్, కుటుంబసభ్యులు శ్రీ అమ్మవారి అలంకరణ నిమిత్తం ఆలయ డిప్యూటీ ఈవో ఎమ్. రత్న రాజు ని కలిసి 11 గ్రాముల బరువు కలిగిన బంగారు నత్తును(ఎరుపు, తెలుపు, పచ్చ రాళ్లు కలిగిన) కానుకగా అందజేశారు. ఈ సందర్భంగా వీరికి ఆలయ అధికారులు అమ్మవారి దర్శనం కల్పించి, వేదపండితులు వీరికి వేదార్వచనం చేయించగా , డిప్యూటీ ఈవో శ్రీ అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదం మరియు చిత్రపటం అందజేశారు.

## వృత్తి విద్య కోర్సులపై విద్యార్థుల ఆసక్తి



**ఇబ్రహీంపట్నం, నవంబర్ 29 (వార్తా ప్రభ ప్రతినిధి):-** వృత్తి విద్యా కోర్సులపై విద్యార్థులు ఆసక్తి కనబరుస్తున్నారని మూలపాడు జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు టి.డేవిడ్ రాక్ ఫెల్లర్ అన్నారు. సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృత్తి విద్య కోర్సుల్లో భాగంగా మూలపాడు జడ్పీ హైస్కూల్ 9, 10, 11 తరగతుల విద్యార్థులు జూపూడి నిమ్రా ఇంజనీరింగ్ కళాశాలను శుక్రవారం సందర్శించారు. కళాశాలలోని ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్ పరికరాల పనితీరు మరియు అవసరతను విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో ఒకేషనల్ ట్రైనర్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ ఆంధ్ర సెంట్రల్ కన్వీనర్ బాడిత శంకర్ ఆధ్వర్యంలో లక్ష దీపోత్సవ పూజలు

● 500 మంది పుణ్య స్త్రీలకు చీరలు పంపిణీ ● ప్రపంచంలో 197 దేశాల్లో దేశాన్ని భావించేతల్లిగా ఒకే ఒక్క దేశంమనదే.....బాడిత శంకర్ ● ఇంద్రకీలాద్రిపై వైభవంగా కార్తీక దీపోత్సవ వేడుకలు

**విజయవాడ పశ్చిమ నవంబర్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కూటమి ప్రభుత్వంలో రాష్ట్రప్రజలందరూసుఖసంతోషాలతో ఉండాలంటూ."""ఏపీ డిప్యూటీ సీఎం, పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో... జనసేన పార్టీ ఆంధ్ర సెంట్రల్ కన్వీనర్ నాయకుడు బాడిత శంకర్ సారధ్యంలో. శుక్రవారం సాయంత్రం కార్తీక మాసం సందర్భంగా విజయవాడ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం ఇంద్రకీలాద్రిపై లక్ష దీపోత్సవం దుర్గమ్మ సన్నిధిలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకుడు బాడిత శంకర్. మాట్లాడుతూ. సృష్టి మూలతత్వాన్ని "స్త్రీ" మూర్తిగా భావించే మన సనాతనధర్మ మార్గంలో ప్రపంచంలో ఉన్న 195 దేశాలల్లో దేశాన్ని తల్లిగా భావించే ఒకే ఒక్క దేశం మన భారతదేశం. మన భారతీయులకు దుర్గమ్మ తల్లి





మించిన తల్లి లేదని.. కన్నతల్లిని దైవంతో సమానంగా భావించి "మాతృదేవోభవ" అని చెప్పే సనాతనధర్మం పుట్టినిల్లు అయిన ఈ భారతదేశంలో పుట్టడం మన అందరి అదృష్టం.., జగన్మాతగా, అమ్మలగన్న అమ్మగా, మన దుర్గమ్మ సన్నిధిలో ఈ స్త్రీ మూర్తులకు కృతజ్ఞతతో తన వంతుగా ఈ కార్యక్రమం చేస్తున్నానన్నారు. చీకటిని పారద్రోలే, జ్ఞానానికి ప్రతీకగా, శక్తి వలయంతో, భగవత్ స్వరూపంతో, లక్ష కాంతులతో జరిగే ఈ దీపోత్సవం రోజున, స్త్రీ మూర్తులకు వస్త్ర పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి. దుర్గగుడి. డిప్యూటీ ఈవో రతన్ రాజు పాల్గొన్నారు.జనసేన పార్టీ నాయకులు బాడిత శంకర్ దంపతుల చేతుల మీదుగా500 మందికి పైగా పుణ్య స్త్రీలకు చీర జాకెట్ పసుపు పంపిణీలు చేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని తిరగించేందుకువేలాదిమంది భక్తజనం పాల్గొన్నారని బాడిత శంకర్ అన్నారు..

## శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలలో ఆకట్టుకున్న ఆధ్యాత్మిక, భక్తి సంగీత కార్యక్రమాలు

**తిరుపతి, నవంబర్ 29 (వార్తాప్రభ ప్రతినిధి)** శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో టీటీడీ హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఆధ్యాత్మిక, ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. తిరుచానూరు ఆస్థానమండపంలో ఉదయం 4.30 నుండి 5.30 గంటల వరకు ఎస్వీ సంగీత నృత్య కళాశాల అధ్యాపకులు, విద్యార్థుల ఆధ్వర్యంలో మంగళధ్వని, ఉదయం 6 నుండి 7.30 గంటల వరకు ఎస్వీ ఉన్నత వేద అధ్యయన సంస్థకు చెందిన పండితులచే చతుర్వేద పారాయణం నిర్వహించారు. ఉదయం 10 నుండి 11 గంటల వరకు తిరుపతికి చెందిన శ్రీ చక్రవర్తి రాఘవన్ ధార్మికోపన్యాసం, ఉదయం 11 నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు శ్రీమతి భువనేశ్వరి బృందం వారిచే భక్తి సంగీత కార్యక్రమం జరిగింది. అనంతరం మధ్యాహ్నం 3 నుండి 4.30 గంటల వరకు తిరుపతికి చెందిన శ్రీమతి వరలక్ష్మి బృందం హరికథ పారాయణం చేశారు. సాయంత్రం 4.30 నుండి 6 గంటల వరకు తిరుపతికి చెందిన శ్రీమతి సుశీల బృందం అన్నమయ్య విన్నపాలు, సాయంత్రం 5:30 నుండి 6 గంటల వరకు ఊంజల సేవలో ఎస్వీ సంగీత నృత్య కళాశాల అధ్యాపకులు శ్రీ శబరి గిరీష్ బృందం అన్నమయ్య సంకీర్తనలను గానం చేశారు. అదేవిధంగా తిరుపతిలోని మహతి కళాక్షేత్రంలో సాయంత్రం 6.30 గంటలకు తిరుపూర్ కు చెందిన శ్రీ నరసింహారావు బృందం భక్త రంజని, అన్నమాచార్య కళామందిరంలో సాయంత్రం 6.30 గంటల నుండి కుమారి హారతి, శ్రీ మధుసూదన్ రావు బృందం భక్తి సంగీత కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ రామచంద్ర పుష్కరిణి వద్ద సాయంత్రం 6:30 గంటలకు శ్రీ కొండల రావు బృందం భక్తి సంగీత కార్యక్రమం నిర్వహించారు. తిరుచానూరు రోడ్డులోని శిల్పారామంలో సాయంత్రం 6.30 గంటల నుండి శిల్పారామంలో తిరుచానూరుకు చెందిన పప్పీ బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన కార్యక్రమం జరిగింది.

## దూకుడు పెంచిన సిట్...



**తిరుమల, నవంబర్ 29 (వార్తాప్రభ ప్రతినిధి)** తీవ్ర దుమారం లేపిన తిరుమల లడ్డూ ఇష్యూపై స్పెషల్ సిట్ దర్యాప్తు స్టార్ చేస్తోంది. లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వాడారన్న ఆరోపణలపై సోదాలు కంటిన్యూ అవుతున్నాయి. పూర్తిస్థాయి విచారణ చేపట్టేందుకు రంగంలోకి దిగారు అధికారులు. సిట్ కోసం తిరుపతి భూదేవి కాంప్లెక్స్ లో తాత్కాలిక కార్యాలయం ఏర్పాటు చేశారు.సిట్ అధికారులు నాలుగు టీమ్లుగా ఏర్పడి విచారణ చేస్తున్నారు. నెయ్యి సప్లై చేసిన ఏఆర్డెయిరీ ఫుడ్స్ను సిట్ సభ్యులు పరిశీలించనున్నారు. అలాగే తిరుమలలో లడ్డూ పోటు, లడ్డూ సెంటర్ల పరిశీలనతో పాటు..లడ్డూ తయారుచేసే వారిని కూడా ప్రశ్నించే అవకాశం ఉందంటున్నారు. పూర్తి విచారణ తర్వాత సీబీఐ డైరెక్టర్కు సిట్బృందం రిపోర్ట్ ఇవ్వనుంది.తిరుమల లడ్డూ తయారీకి వాడే నెయ్యిలో కల్తీ జరిగినట్లు ఔఆఆః రిపోర్ట్లో బయటపడిన అంశంపై స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ దర్యాప్తు చేస్తుంది. సుప్రీంకోర్టు ఆదేశాలతో సీబీఐ నుంచి ఇద్దరు అధికారులతో పాటు రాష్ట్రం నుంచి ఇద్దరు, ఎఫ్ఎస్ఎస్ఏఐ నుంచి మరో అధికారి ప్రత్యేక బృందంలో నియమితులయ్యారు.టీమ్లో మొత్తం నలుగురు డీఎస్పీలుండగా వారిలో ముగ్గురి ఆధ్వర్యంలో సిబ్బంది మూడు బృందాలుగా ఏర్పడ్డారు. ఒక టీమ్ వైష్ణవి డెయిరీకి, మరో టీమ్ తమిళనాడులోని దిండుగల్కు చెందిన ఏఆర్డెయిరీకి, ఇంకోటి చెన్నైలోని ఎస్ఎంఎస్ల్యాబ్ కు వెళ్లాయి. టీటీడీకి కల్తీ నెయ్యి సప్లై చేసినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఏఆర్డెయిరీ..తాము పంపిన నెయ్యి నాణ్యమైనదిగా చెప్తూ ాటూ ల్యాబ్ సర్టిఫికెట్ను సమర్పించడంతో సిట్ బృందం దానిపై దృష్టి పెట్టింది.ఏఆర్డెయిరీ నెయ్యి నాణ్యతపై ఆ ల్యాబ్ఇచ్చిన సర్టిఫికెట్నిజమా.? కాదా.? నెయ్యి నాణ్యతను ఎలా సర్టిఫై చేశారు.? ల్యాబ్లో క్వాలిటీ చెకింగ్ ఎక్స్పర్ట్స్ ఉన్నారా.? లేదా.? అని ఆరా తీస్తున్నారట. ఏఆర్డెయిరీ నెయ్యి నాణ్యతను పరీక్షించి, క్వాలిటీ సర్టిఫికెట్ఇచ్చిన ఎక్స్పర్ట్స్ వివరాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. సిట్కీలక అధికారులు ఎంట్రీ ఇచ్చాక దర్యాప్తు మరింత లోతుగా జరిగే అవకాశం ఉందంటున్నారు.వైష్ణవి డెయిరీ, ఏఆర్ డెయిరీలో తనిఖీలు చేపట్టాయి సిట్ టీమ్స్. ఈ రెండు డెయిరీల కెపాసిటీపై ఆరా తీసినట్లు తెలుస్తోంది. ఆ డెయిరీలు ఎప్పుడు ఏర్పాటయ్యాయి.? వాటికి ఎన్ని చిల్లింగ్ సెంటర్లు ఉన్నాయి.? వాటి నెయ్యి ఉత్పత్తి సామర్థ్యం ఎంత.? పాలు ఎక్కడి నుంచి సేకరిస్తున్నారనే దానిపై వివరాలు సేకరిస్తున్నట్లు సమాచారం. టీటీడీకి ఈ డెయిరీలే స్వయంగా నెయ్యి తయారు చేసి సరఫరా చేస్తున్నాయా లేక ఇతర డెయిరీల నుంచి సేకరించి పంపుతున్నాయా? అనే కోణాల్లో దర్యాప్తు జరుగుతోందట. రెండు డెయిరీల రికార్డులు పరిశీలించి పలు డాక్యుమెంట్స్ స్వాధీనం చేసుకున్నట్టు సమాచారం.స్పెషల్ సిట్ దర్యాప్తుతో మళ్లీ హడావుడి కనిపిస్తోంది. ఏపీ ప్రభుత్వం వేసిన సిట్ మీద ఆరోపణలు రావడం..అంతలోనే సుప్రీంకోర్టులో విచారణ జరగడంతో..స్పెషల్ సిట్ ఫామ్ అయింది. అయితే కల్తీ వ్యవహారం విషయంలో స్పెషల్ సిట్ అధికారులు ఏం తేలుస్తారానేది ఇంట్రెస్టింగ్గా మారింది. తీవ్ర దుమారం లేపి సుప్రీంకోర్టు తీర్పు తర్వాత సైలెంట్ అయిపోయిన ఈ ఇష్యూ మళ్లీ స్పెషల్ సిట్ రిపోర్టుతో హాట్ టాపిక్ అయ్యే అవకాశం ఉంది.రాజకీయ అంశాలతో ముడిపడి ఉన్న వివాదం కావడంతో స్పెషల్ సిట్ దర్యాప్తు అటు టీటీడీ అధికారుల్లోనూ..ఇటు పొలిటికల్గానూ చర్చనీయాంశం అవుతోంది. అయితే ప్రత్యేక దర్యాప్తు అధికారులు మాత్రం హడావుడి లేకుండా తమ పని తాము చేసుకుంటూ పోతున్నట్లు తెలుస్తోంది. ఇంకా సిట్ టీమ్లో ఉన్నతస్థాయి అధికారులు రంగంలోకి దిగలేదని..ఆ తర్వాత వరుస పెట్టి విచారణలు ఉంటాయంటున్నారు. పూర్తిస్థాయి దర్యాప్తు స్టార్ట్ అయితే ఎవరెవరిని విచారిస్తారనేది ఉత్కంఠ రేపుతోంది.

## కొండపల్లి సమస్యలపై చర్యలు తీసుకోండి

**- కలెక్టర్ లక్ష్మీషాకు కాంగ్రెస్ నేతల విజ్ఞప్తి**

**ఇబ్రహీంపట్నం, నవంబర్ 29 (వార్తా ప్రభ ప్రతినిధి):-** కొండపల్లి పురపాలక పాలకవర్గం ఎన్నిక, ప్రధాన రహదారి అభివృద్ధిపై దృష్టి సారించాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీషాకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బొర్రా కిరణ్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఇటీవల కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ జి.లక్ష్మీషాను కాంగ్రెస్ నేతలు శుక్రవారం గొల్లపూడిలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొండపల్లి పురపాలికలో ప్రధాన సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించారు. పురపాలక సంఘం ఎన్నికలు జరిగి మూడేళ్లవుతున్నా నేటికీ పాలకవర్గం లేకపోవడం కొండపల్లి ప్రజల దురదృష్టమన్నారు. కొత్త ప్రభుత్వం రాగానే పాలకవర్గం వస్తుందని ఆశాభావంతో ఉన్నా ఇప్పట్లో నెరవేరేటట్లు లేదని, అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. పారిశ్రామికంగా, పర్యాటకంగా అభివృద్ధి చెందుతున్న కొండపల్లి పట్టణంలో ప్రధాన రహదారిని విస్తరించి ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించాలని కోరారు. ఇరుకుగా ఉన్న ఈ రహదారిపై నిత్యం ప్రజలు ట్రాఫిక్ సమస్యలు ఎదుర్కొంటున్నట్లు చెప్పారు. కొండపల్లి పట్టణంగా రూపాంతరం చెందిన నేపథ్యంలో నాలుగు వరుసల రహదారిగా



విస్తరించేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన కలెక్టర్ లక్ష్మీషా త్వరలో కొండపల్లిలో పర్యటించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కలెక్టర్ ను కలిసిన వారిలో పీసీసీ మాజీ కార్యదర్శి పోతురాజు ఏసుదాసు, స్థానిక నాయకులు ఉన్నారు.

## విద్యార్థులు జీవనశైలి మార్చుకోవాలి

**- జిల్లా కలెక్టర్ బాలాజీ**



**మచిలీపట్నం నవంబర్ 29 (వార్తాప్రభ ప్రతినిధి)**కృష్ణా విశ్వవిద్యాలయం: రోజు రోజుకు మారుతున్న కాలమాన పరిస్థితుల్లో విద్యార్థులు తమ జీవన శైలిలో మార్పులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డికె బాలాజీ ఉద్బోధించారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో కృష్ణా విశ్వవిద్యాలయం లో నిర్వహించిన ఎ ప్రాక్టికల్ అప్రోచ్ టు ఎథిక్స్, ఇంటిగ్రిటీ, ఆప్టిట్యూడ్ ఫర్ సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ గ్రంథ విశ్లేషణ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు మొబైల్ ఫోన్ వినియోగం తగ్గించడం, చిన్న చిన్న పెట్టుబడులు పెట్టడం, పలు కోర్సుల్లో చేరి స్కిల్స్ పెంచుకోవడం లాంటి అంశాల పై దృష్టిసారించాలని సూచించారు. ఆంగ్ల భాష పై పట్టు సాధించినప్పుడే పోటీ పరీక్షల్లో మంచి ఫలితాలు ఉంటాయి అని చెప్పారు. చిన్న నాటి నుండి తాను పరిశీలించిన, ఎదుర్కొన్న అంశాలు ఆధారంగా ఈ పుస్తకం రాయడం జరిగిందని, దాని పై విశ్లేషణ చేయడం సంతోషంగా వుందన్నారు. శరత్ చంద్ర ఐఎఎస్ అకాడమి డైరెక్టర్ టీ శరత్ చంద్ర గ్రంథాన్ని విశ్లేషించారు.మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు పి శ్రీరామ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కృష్ణా విశ్వవిద్యాలయం రెక్టర్ ఆచార్య ఎంవి బసవేశ్వరరావు తదితరులు ప్రసంగించారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ముదిగొండ శాస్త్రి సభాపరిచయం చేయగా కృష్ణా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ప్రధాన ఆచార్యులు ఆచార్య ఎన్ ఉష వందన సమర్పణ చేశారు. ఈ సందర్భముగా కలెక్టర్ బాలాజీ దంపతులను ఘనంగా సత్కరించారు.

## గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**- మంత్రి డోలా.బాలవీరాంజనేయ స్వామి కి వినతిపత్రం అందించిన ఎ.పి.యన్.జి.జి.ఓస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె.వి.శివా రెడ్డి, ప్రధాన కార్యదర్శి సి.హెచ్.పురుషోత్తమనాయుడు, ఎ.విద్యాసాగర్**



**విజయవాడ :నవంబర్ 29 (వార్తాప్రభ ప్రతినిధి)** గ్రామ వార్డు సచివాలయాల శాఖ మంత్రి డోలా బాల.వీరాంజనేయ స్వామిని కలిసిన ఎ.పి.యన్.జి.జిఓ ల అగ్ర నేతలు సచివాలయ ఉద్యోగుల సమస్యలపై మంత్రితో అరగంటపాటు చర్చించారు. అనంతరం 22 అంశాలతో కూడిన వినతిపత్రం అందించి సమస్యలు పరిష్కారం చేయాలని, ముఖ్యమంత్రితో జరగనున్న సమీక్ష సమావేశంలో ప్రధాన అంశాలపై నిర్ణయం తీసుకోవాలని కోరారు.ప్రధానంగా గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు కామన్ అపాయింట్ మెంట్ డేట్ ఇవ్వాలని, మెరిట్ కం రోస్టర్ విధానంలో సీనియారిటీ లిస్టులు తయారు చేయాలని, జూనియర్ అసిస్టెంట్ పేస్కేల్ మంజూరు చేయాలని,డేట్ ఆఫ్ జాయినింగ్ నుండి నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, పదోన్నతులు కల్పించాలని,ప్రభుత్వ శాఖల్లో ఉన్న ఖాళీలలో సచివాలయ ఉద్యోగులకు అవకాశం కల్పించాలని,యన్.టి.ఆర్ భరోసా పింఛన్ పంపిణీలో ఉద్యోగుల పై వత్తిడి లేకుండా చూడాలని,ప్రస్తుతం జరుగుతున్న వివిధ సర్వేలకు తగిన సమయం కేటాయించి ఉద్యోగులపై వత్తిడి తగ్గించాలని,విద్యావంతులైన సచివాలయ ఉద్యోగుల సేవలు ఉన్నంతంగా ఉపయోగించుకునేలా తగిన చర్యలు తీసుకొని ఉద్యోగులకు న్యాయం చేయాలని నాయకులు మంత్రి ద్రుష్టికి తీసుకొని వచ్చారు. గురుకుల పాఠశాలలు, రెసిడెన్షియల్ సొసైటీ బిసి ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ఉద్యోగుల పదవి విరమణ వయసుని 60 నుంచి 62 సంవత్సరాలకు పంచే విషయాన్ని కూడా చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎ.పి.యన్.జి.జి.ఓస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కె.వి. శివారెడ్డి,రాష్ట్ర ప్రధానకార్యదర్శి సి. హెచ్.పురుషోత్తమనాయుడు,పశ్చిమ కృష్ణా జిల్లా అధ్యక్షులు ఎ.విద్యాసాగర్,రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.వి.రమణ,రాష్ట్ర కోశాధికారి రంగారావు,గ్రామ వార్డు సచివాలయ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.డి.జాని పాషా తదితరులు పాల్గొన్నారు.

## ట్రంప్ ప్రాణాలకు రక్షణ లేదు

### పుతిన్ కీలక వ్యాఖ్యలు

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన రిపబ్లికన్ పార్టీ నేత డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమవుతున్నారు. ఈక్రమంలో అగ్రరాజ్యానికి కాబోయే అధ్యక్షుడిపై రష్యా అధినేత వ్లాదిమిర్ పుతిన్ ప్రశంసలు కురిపించారు. ఆయన తెలివైన రాజకీయ నేత అని అన్నారు. అయితే, ఇటీవల ఆయనపై జరిగిన హత్యాయత్నాలు దిగ్భ్రాంతి కలిగించాయన్న పుతిన్.. ప్రస్తుతం ట్రంప్ ప్రాణాలకు రక్షణ లేదంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. కజకిస్థాన్లో జరిగిన ఓ సదస్సులో పాల్గొన్న రష్యా అధినేత మీడియాతో మాట్లాడారు. ఈసందర్భంగా అమెరికా ఎన్నికల ప్రచారంలో జరిగిన ఘటనలను గుర్తుచేసుకున్నారు. "అమెరికా చరిత్రలోనే ఈసారి దురదృష్టకర ఘటనలు చోటుచేసుకున్నాయి. ఎన్నికల్లో ట్రంప్పై పోరాడేందుకు కొందరు అనాగరిక పద్ధతులు పాటించారు. ఆయన కుటుంబాన్ని, పిల్లలను లక్ష్యంగా చేసుకొని రాజకీయ ప్రత్యర్థులు విమర్శలు గుప్పించడం దిగ్భ్రాంతి కలిగించింది. ఒకటికంటే ఎక్కువసార్లు ఆయనపై హత్యా యత్నాలు జరగడం విచారకరం. నా ఆలోచన ప్రకారం.. ఇప్పుడు ట్రంప్ ఏమాత్రం సురక్షితంగా లేరు. అయితే ఆయన తెలివైన వ్యక్తి. ముప్పును అర్థం చేసుకొని జాగ్రత్తగా ఉంటారని విశ్వసిస్తున్నా" అని పుతిన్ తెలిపారు. ఈసందర్భంగా ఇటీవల దీర్ఘశ్రేణి క్షిపణులను ప్రయో గించేందుకు ఉక్రెయిన్కు అమెరికా అధ్యక్షుడు బైడెన్ ఇచ్చిన అనుమతులపై పుతిన్ తీవ్రంగా స్పందించారు.

## 45వ డివిజన్ బృందావన్ కాలనీలో రూ. 20 లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణం



**విజయవాడ పశ్చిమ నవంబర్ 27 : (వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక 45 డివిజన్ లోని బృందావన్ కాలనీలో రు. 19.70 లక్షలతో సిమెంట్ రోడ్డును నిర్మాణం చేస్తున్నట్లు 45వ డివిజన్ తెలుగుదేశం నాయకులు మైలవరపు కృష్ణ చెప్పారు. రోడ్డు నిర్మాణ పనులను కృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా మైలవరపు కృష్ణ మాట్లాడుతూ 45 డివిజన్ లో పలు అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని చెప్పారు. విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాద్, విజయవాడ పశ్చిమ శాసనసభ్యులు వై సుజనా చౌదరి మార్గదర్శకత్వంలో 45 వ డివిజన్ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో రోడ్డు కాంట్రాక్టర్ తిరుపాల్ రావు, సచివాలయం సెక్రటరీ బుచ్చిబాబు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ముత్యాల సుబ్బారెడ్డి నూతన గృహప్రవేశం వేడుకల్లో పాల్గొన్న ఆకుపాటి



**కనిగిరి నవంబర్ 29 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం సిఎస్ పురం మండలం మాజీ జడ్పిటిసి సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్యాల సుబ్బారెడ్డి బెంగళూరులోని వైట్ ఫీల్డ్ నందు నూతన గృహప్రవేశ వేడుకల్లో శుక్రవారం ప్రకాశం జిల్లా ఎంపీటీసీ ల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ పాల్గొన్నారు. ముత్యాల సుబ్బారెడ్డి దంపతులకు ఆకుపాటి వెంకటేష్ పుష్పగుచ్ఛంతో అభినందనలు తెలిపారు. ముత్యాల సుబ్బారెడ్డి దంపతులతో ఈ నూతన గృహప్రవేశంతో మీ జీవితాలలో సుఖసంతోషాలు, ఆనంద వెలుగులు నిండాలని, అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు సిద్ధించాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నట్టు ఆకుపాటి వెంకటేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుపాటి మిత్ర బృందం పాల్గొన్నారు.

## నాకు ఈ నెల జీతం పెట్టండి మహాప్రభో

**పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోండి**

**ఆవేదన వ్యక్తం చేస్తున్న వెటర్నరీ అసిస్టెంట్ దేవకుమార్**



**అనుమసముద్రం—పేట నవంబరు 29 (వార్తాప్రభ)** మండలంలోని చౌట భీమవరం గ్రామంలో పంచాయతీ కార్యదర్శి మరియు డిజిటల్ అసిస్టెంట్ ఇద్దరు కలసి తమతో పాటుగా విధులు నిర్వహిస్తున్న వెటర్నరీ అసిస్టెంట్ దేవకుమార్ అనే ఉద్యోగికి ఈ నెల జీతం బిల్లు ప్రభుత్వానికి పంపలేదు. దీంతో సదరు ఉద్యోగి పంచాయతీ కార్యదర్శిని నాకు ఈ నెల జీతం ఎందుకు పెట్టలేదని కారణం చెప్పమని అడిగినప్పటికీ పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యపు సమాధానం ఇస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నెలరోజుల పాటు పనిచేసి వచ్చే జీతంతో కుటుంబాన్ని పోషించాల్సిన ఉద్యోగికి ఈనెల జీతం రాకపోవడంతో బ్యాంకుకు చెల్లించాల్సిన ఈఎంఐలు ఆగిపోతాయని ఇంట్లో ఉన్న తల్లిదండ్రులను చూసు కోవాల్సిన బాధ్యత ఇతను పైనే ఉందని తెలియపరిచాడు. ఉద్దేశపూర్వకంగానే పంచాయతీ కార్యదర్శి మరియు డిజిటల్ అసిస్టెంట్ కలిసి నాకు జీతం రాకుండా చేశారని తనకు మానసిక శోభకు గురిచేసారని భాదిత వెటర్నరీ అసిస్టెంట్ దేవకుమార్ ఆరోపిస్తున్నారు. దీనిని పై పంచాయతీ సెక్రటరీకి మరియు మండల ఎంపీడీవోకి అర్జీ పూర్వకంగా విన్నవించానని తెలియజేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తగు న్యాయం చేయవలసినదిగా బాధితుడు కోరుకుంటున్నాడు.

## ఈ చట్టంతో చిన్నారులకు మేలు

సిడ్నీ : సోషల్ మీడియా నుండి 16 ఏళ్లలోపు వారిని నిషేధించే చారిత్రాత్మక చట్టం పిల్లలకు మేలు కలిగిస్తుందని ఆస్ట్రేలియా ప్రధాని పేర్కొన్నారు. ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్, ఎక్స్ వంటి సోషల్మీడియా ప్లాట్ఫారమ్లపై నిషేధంతో ఆస్ట్రేలియన్ యువకులకు మెరుగైన ఫలితాలు లభిస్తాయని, తక్కువ నష్టం ఉంటుందని ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఇది సరైన చర్య అని, తమ ప్రభుత్వానికి తల్లిదండ్రుల మద్దతు ఉంటుందని భావిస్తున్నామని కాన్బెర్రాలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన పేర్కొన్నారు. పిల్లల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడంపై సోషల్మీడియా ప్లాట్ఫారమ్లు ఇప్పుడు సామాజిక బాధ్యతను కలిగి ఉంటాయని అన్నారు. అన్నారు. అయితే ఈ చట్టం పూర్తిగా అమలవుతుందని చెప్పలేమని, 18 ఏళ్లలోపు వారికి మద్యపాన నిషేధం చట్టంతో దీనిని పోల్చారు. 16 ఏళ్ల కంటే తక్కువ వయసున్న చిన్నారులకు సోషల్ మీడియా వినియోగంపై నిషేధం విధిస్తూ పార్లమెంటు దిగువ సభలో బిల్లు ఆమోదం పొందిన సంగతి తెలిసిందే.

# హైకోర్టు ఆదేశాలను తుంగలో తొక్కిన టౌన్ ప్లానింగ్ అధికారులు....?

## ● యదేచ్ఛగా రాత్రికి రాత్రే అక్రమ నిర్మాణం

**కూకట్ పల్లి,నవంబర్29(వార్తాప్రభ):** ఇరువర్గాలకు మధ్య ఉన్న భూమికి సంబంధించిన అంశం హై కోర్టులో ఇంకా తేలక ముందే, కేసు నడుస్తున్నా,ఒక వర్గం వాళ్ళు దౌర్జన్యంగా,అక్రమంగా, అన్యాయంగా సంబంధిత భూమిలో ఎటువంటి అనుమతులు పొందకుండానే అక్రమంగా తవ్వుతున్నా కూడా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్,ముసపేట సర్కిల్ అధికారులు ఏ మాత్రం పట్టించుకోకుండా హై కోర్టు ఆదేశాలను తుంగలో తొక్కి బేఖాతరు చేస్తూ అక్రమ నిర్మాణ దారులకు పరోక్షంగా సహకరిస్తున్నారని పిటిషనర్ ఎస్.ఎ. అన్వర్ ఒక పత్రికా సమావేశం లో తీవ్రంగా విమర్శించారు. ఓ.ఎస్.నెంబరు: 66 ఆఫ్ 2023 మరియు ఓ.ఎస్. నెంబరు: 64 ఆఫ్ 2023 రెండు సూట్లులో హై కోర్టులో కేసులు నడుస్తూ ఉన్నాయని పేర్కొన్నారు. కోర్టు స్పష్టంగా తన ఉత్తర్వుల్లో ఎటువంటి నిర్మాణాలు జరగకుండా చూడాలని ఆదేశించినా ముసాపేట టౌన్ ప్లానింగ్ ఎసిపి అధికారికి చీమ కుట్టినట్లు కూడా అనిపించడం లేదు. అక్రమ నిర్మాణ దారులతో చేతులు కలిపి పరోక్షంగా సహకరిస్తున్నారు. అక్రమ నిర్మాణ దారులకు రాత్రికి రాత్రే పెద్ద పెద్ద లారీలతో మట్టిని తరలిస్తున్నారు. ఇదే విషయాన్ని టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫోటోలు, వీడియో లతో సహా పంపించడం




జరిగిందని చెప్పారు. అయినా కూడా టౌన్ ప్లానింగ్ అధికారులు ఏమాత్రం పట్టించు కోవడం లేదని తెలిపారు. ఇదే విషయాన్ని బాలానగర్ పోలీసులకు సైతం చెప్పడం జరిగిందని తెలిపారు. హుటా హుటిన బాలానగర్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని అక్కడ జరుగుతున్న పనులను ఫోటోలు, వీడియోలు తీసుకుని వెళ్ళడం



జరిగిందని తెలిపారు. భూమికి సంబంధించిన అంశం కోర్టు పరిధిలో ఉన్నా కూడా ఒక వర్గం వాళ్ళు దౌర్జన్యం చేస్తూ భూమిలో అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారు.అరికట్టాల్సిన అధికార యంత్రాంగం అక్రమ నిర్మాణదారులకు కొమ్ము కాస్తున్నారు. ఇక సామాన్యులకు న్యాయం ఎక్కడ జరుగుతుంది అంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# కూకట్ పల్లి నుండి దీక్ష దివాస్ కు తరలిన బిఆర్ఎస్ శ్రేణులు.



**కూకట్ పల్లి,నవంబర్ 29(వార్తాప్రభ):** మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దీక్ష దివాస్ కార్యక్రమానికి కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో తరలివెళ్లిన కూకట్ పల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు.శుక్రవారం రాష్ట్ర నలుమూలల నుండి బిఆర్ఎస్ కార్యకర్తలు తరలి రావడంతో కార్యకర్తలలో నూతన ఉత్తేజం నెలకొంది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ,సీనియర్ బిఆర్ ఎస్ నాయకులు టీ.నర్సింలు, పరమేష్ గౌడ్,ఎర్రన్న,శంకర్ సింగ్, రాములు, మహిళలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చొరవతో ఏరోస్పేస్ రంగంలో పెట్టుబడి పెట్టేందుకు జెకె గ్రూప్ సుముఖత

**అమరావతి: నవంబర్ 29 (వార్తాప్రభ ప్రతినిధి)** ప్రతిష్టాత్మక జెకె గ్రూప్ ప్రతినిధులు రాష్ట్రంలో ఏరోస్పేస్ రంగంలో పెట్టుబడి పెట్టేందుకు సుముకత వ్యక్తం చేశారు. గతంలో కర్ణాటక, తెలంగాణలో పెట్టుబడి పెట్టాలని జెకె గ్రూప్ బావించినప్పటికీ రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత, సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చొరవతో రాష్ట్రంలో పెట్టుబడి పెట్టేందుకు సుముకత వ్యక్తం చేశారు. ఈరోజు సాయంత్రం సచివాలయంలోని ఐదో బ్లాక్ లో ఉన్న మంత్రి కార్యాలయంలో జెకె గ్రూప్ ప్రతినిధులు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తో సమావేశమయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడి పెట్టేందుకు ఉన్న అవకాశాలు, తాము స్థాపించాలని అనుకుంటున్న పరిశ్రమలకు అనువైన వాతావరణం, భౌగోళిక పరిస్థితులపై చర్చించారు. రాష్ట్రంలో పరిశ్రమలకు అవసరమైన భూమి అందుబాటులో ఉండటం, పెట్టుబడిదారులకు స్నేహపూర్వక ప్రభుత్వం ఉన్న నేపథ్యంలో రాష్ట్ర మంత్రి శ్రీనివాస్ సూచన మేరకు వారు పుట్టపర్తి జిల్లా లోని ఏరో స్పేస్ పార్క్ లో తాము పెట్టుబడులు పెట్టేందుకు సుముఖంగా ఉన్నామని తెలియజేశారు. రాష్ట్రంలోని ఏరోస్పేస్ పార్క్ లో ఉన్న అవకాశాలు భౌగోళిక పరిస్థితులు, రవాణా, ఇతర మౌలిక సదుపాయాల గురించి చర్చించి తాము ఏరోస్పేస్ రంగంలో పెట్టుబడి పెట్టేందుకు సుముఖంగా ఉన్నామని తెలియజేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న పరిశ్రమ శాఖ కార్యదర్శి యువరాజ్ ను జెకె గ్రూప్ ప్రతినిధులు ఏరో స్పేస్ పార్క్ లో భూమిని పరిశీలించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఇదేవిధంగా రాష్ట్రంలోని ఏరోస్పేస్ పార్కులో ఏర్పాటయ్యే పరిశ్రమల్లో పనిచేసే సిబ్బందికి నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు ఫిలిప్స్ ఇండియా గ్రూప్ ముందుకొచ్చింది. రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఆయా కంపెనీలకు అవసరమైన నైపుణ్యం గల సిబ్బందిని తయారు చేసేందుకు తాము సుముఖంగా ఉన్నామని తెలియజేశారని మంత్రి వివరించారు.

# స్కిల్ వర్సిటీలో 'విప్రో' భాగస్వామి కావాలి- మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్, నవంబర్ 29 (వార్తాప్రభ ప్రతినిధి)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో విప్రో భాగస్వామి కావాలని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. హైదరాబాద్ లో విప్రో సంస్థ కార్యకలాపాల పురోగతిని వివరించేందుకు శుక్రవారం నాడు ఆ సంస్థ చీఫ్ ఫైనాన్షియల్ అధికారి రాఘవన్ సచివాలయంలో శ్రీధర్ బాబును కలిసారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి ఐటి, ఎఫ్ ఎంసీజీ రంగాల్లో పేరు గడించిన విప్రో తమ సంస్థకు అవసరమయ్యే మానవ వనరులకు స్కిల్ యూనివర్సిటీలో స్వయంగా శిక్షణ ఇచ్చి (ఇండస్ట్రీ డ్రివెన్ ట్రెయినింగ్) నియమించుకోవాలని సూచించారు. డా. రెడ్డీస్ ల్యాబ్స్ ఇదే తరహాలో 80 మంది నిరుద్యోగ యువతకు తమ అవసరాలకు తగినట్లుగా శిక్షణ ఇస్తోందని ఆయన తెలిపారు. ఎఫ్ ఎంసీజీ ఉత్పత్తుల పరిశ్రమలను ద్వితీయ శ్రేణి నగరాల్లో ఏర్పాటు చేయాలని శ్రీధర్ బాబు కోరారు. రాష్ట్రంలోని 117 శాసనసభ నియోజక వర్గాల్లో మహిళల కోసం మినీ పారిశ్రామిక వాడలను ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. అక్కడి మౌలిక సదుపాయాలను వినియోగించుకుని పరిశ్రలకు ఏర్పాటు చేస్తే గ్రామీణ ప్రాంతాల వారికి ఉపాధి దొరుకుతుందని అన్నారు. సమావేశంలో విప్రో కార్పోరేట్ వ్యవహారాల ప్రతినిధి వినయ్ రావత్, టీజీఐఐసీ సిఇఓ వి.మధుసూదన్ లు పాల్గొన్నారు.

# భార్య మోసం చేసిందని బాధతో యువకుడి ఆత్మహత్య...



**బెల్లంపల్లి నవంబర్ 29 (వార్తాప్రభ ప్రతినిధి)** ఈర బత్తుల ప్రవీణ్ కుమార్ (30) అనే సింగరేణి కార్మికుడు ఇంట్లో ఉరి వేసుకొని తెల్లవారుజామున ఆత్మహత్య చేసుకున్నాడు.బెల్లంపల్లి పట్టణం కన్నాల బస్తీకి చెందిన ఈరబత్తుల ప్రవీణ్ కుమార్ కు 2024 ఫిబ్రవరి మాసంలో బెల్లంపల్లి యువతితో అంగరంగ వైభవంగా వివాహం జరిగింది. వివాహమైన వారంలోపే పుట్టింటికి వెళ్లి వస్తానని బర్త ప్రవీణ్ కుమార్ కు చెప్పి వెళ్ళిపోయి అక్కడే ఉండిపోయింది.ఎన్నిసార్లు పిలిచినా రాకపోవడంతో, భార్య రావడంలేదని బాధతో ప్రవీణ్ కుమార్ ప్రతి రోజు కుమిలిపోతున్న సమయంలో, ఇంతలో భార్య మరొకరిని వివాహం చేసుకున్నది తెలిసింది, ప్రవీణ్ కుమార్ కు విడాకులు కాకముందే, మరో వ్యక్తితో పెళ్లికావడంతో మనస్తాపానికి గురయ్యాడు.పెళ్లి చేసుకున్న వారంలో యువతి మోసం చేసి వేరొకరిని పెళ్లిచేసుకోవడంతో,భార్య చేతిలో మోసపోయిన ప్రవీణ్ కుమార్ పరువు పోయిందని గతకొంతకాలంగాకు మిలిపోతున్నాడు,కుటుంబసభ్యులు, బంధుమిత్రులు ఎంతగానో ఓదార్చారు ధైర్యం నింపారు. అయినప్పటికీ జరిగిన భార్య చేసిన మోసం నుండి తేరు కోలేక,ఆ బాధను తట్టుకోలేక శుక్రవారం తెల్లవారుజామున ఇంట్లోనే ఫ్యాన్ కు ఊరేసుకుని చనిపోయినట్లు కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు.కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు బెల్లంపల్లి వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు...ప్రవీణ్ కుమార్ గత మూడు సంవత్సరాల క్రితం తన తండ్రి శ్రీనివాస్ ఉద్యోగాన్ని డిపెండెంట్ కింద రావడం బెల్లంపల్లి శాంతిఖని గని లో ఉద్యోగం చేస్తున్నాడు. ప్రవీణ్ కుమార్ గత కొన్ని సంవత్సరాల క్రితం పవర్ ఆఫ్ బెల్లంపల్లి అనే సోషల్ మీడియాతో అన్ని సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొని అందరికీ సుపరిచితుడు అయ్యాడు, సింగరేణి ఉద్యోగంలో చేరిన తర్వాత కూడా ఉద్యోగం చేస్తూ సేవా కార్యక్రమాలలో పాల్గొంటూ అన్నిట్లో ముందుండే వాడని అలాంటి వ్యక్తి ఆత్మహత్య చేసుకోవడం ఏంటని పలువురు విషాదం వ్యక్తం చేశారు.

# వారం ముందే చైతూ, శోభిత పెళ్లి తంతు షురూ



నాగచైతన్య, శోభితల వివాహం డిసెంబర్ 4వ తారీకున అన్నపూర్ణ స్టూడియోస్‌లో స్నేహితులు, సన్నిహితుల మధ్య జరగనున్న విషయం తెల్సిందే. ఏయన్నార్ గారి విగ్రహం సాక్షిగా ఈ జంట ఒక్కటి కాబోతున్నారు. ఇప్పటికే పెళ్లికి సంబంధించిన ఏర్పాట్లు పూర్తి అయ్యాయి అంటూ ఇటీవల అక్కినేని ఫ్యామిలీ నుంచి ప్రకటన వచ్చింది. పెళ్లికి ఇంకా వారం రోజుల సమయం ఉండగానే పెళ్లి తంతు మొదలు పెట్టినట్టు ఫ్యామిలీ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. పెళ్లిలో అతి ముఖ్యమైన మొదటి ఘట్టం హల్దీ వేడుకను ఇరు ఫ్యామిలీలు పూర్తి చేయడం జరిగింది. అన్నపూర్ణ స్టూడియోలో ఈ వేడుక జరిగింది.కాబోయే వధూవరులకు ఒకే చోట మంగళ స్థానాలు చేయించడం జరిగింది. మంగళ స్థానాల కార్యక్రమంలో ఇరు కుటుంబాల స్నేహితులు, బంధు మిత్రులు హాజరు అయ్యారు. సాధారణంగా పెళ్లి కొడుకు, పెళ్లి కూతురుకు మంగళ స్థానాలు వేరు వేరుగా చేయిస్తారు. కానీ నాగ చైతన్య, శోభితలకు మాత్రం మంగళ స్థానాలు ఒకే చోట, ఒకే రోజు చేయించడం జరిగింది. ఇది వారి సాంప్రదాయామా లేదంటే పెళ్లి తంతు స్ట్రీమింగ్ రైట్స్ ఓటీటీ వారికి ఇచ్చారు కనుక షూటింగ్‌కి అనుకూలంగా ఉంటుందని, సినిమాటిక్‌గా ఉంటుందని భావిస్తున్నారా అంటూ కొందరు నెటిజన్స్ ప్రశ్నిస్తున్నారు.శోభిత, నాగ చైతన్యల పెళ్లి తంతు మొదలు అయిందని మంగళ స్థానాల వీడియోలు, ఫోటోలు షేర్ చేయడం ద్వారా క్లారిటీ ఇచ్చారు. పెళ్లికి ఇంకా సమయం ఉండగానే మంగళ స్థానాలు పూర్తి చేశారు కనుక రాబోయే రోజులన్నీ ఏదో ఒక ప్రత్యేక కార్యక్రమం, పెళ్లి తంతు జరుగుతూనే ఉంటుంది. హిందూ బ్రాహ్మణ ఆచారాల ప్రకారం ఈ పెళ్లి వేడుక జరుగుతుంది. పెళ్లికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు బయటకు రాకుండా జాగ్రత్త పడాలని భావించినప్పటికీ మంగళ స్నానాలకు సంబంధించిన ఫోటోలు అప్పుడే బయటకు వచ్చాయి. ముందు ముందు పెళ్లి తంతు ఫోటోలు, వీడియోలు లీక్ కాకుండా జాగ్రత్త పడతారేమో చూడాలి.నాగ చైతన్య తండేల్ సినిమా షూటింగ్‌ను పూర్తి చేశాడు. జనవరిలో సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకు రావాలని భావించినా సంక్రాంతికి మూడు పెద్ద సినిమాలు ఉన్న కారణంగా వాయిదా వేయడం జరిగింది. ఫిబ్రవరి నెలలో సినిమాను విడుదల చేయబోతున్నారు. తండేల్ సినిమా షూటింగ్ ప్రారంభం అయినప్పటి నుంచి అంచనాలు భారీగా ఉన్నాయి. అల్లు అరవింద్ సమర్పణలో చందు మొండేటి ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో రూపొందించారు. బన్నీ వాసు ఈ సినిమాను నిర్మించారు. సాయి పల్లవి హీరోయిన్‌గా నటించడం వల్ల అంచనాలు భారీగా ఉన్నాయి. మరి అంచనాలకు తగ్గట్లుగా సినిమా ఉంటుందా అనేది తెలియాలి అంటే ఫిబ్రవరి వరకు వెయిట్ చేయాల్సిందే.

# జాతీయ అవార్డు వస్తుంది అనుకుంటున్నా - రష్మిక




నేషనల్ క్రష్ రష్మిక మందన్న 'యానిమల్' తర్వాత మరో బిగ్ హిట్‌కి రెడీ అయ్యింది. పుష్ప 2 తో మరోసారి పాన్ ఇండియా స్థాయిలో రష్మిక మందన్న సందడి చేయడం కన్ఫర్మ్ అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. సోషల్ మీడియాలో పుష్ప 2 సినిమా క్రేజ్ ఏంటో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. నెట్టింట ఈ సినిమా రికార్డుల మోత మ్రోగించడం ఖాయం అనే నమ్మకం వ్యక్తం అవుతోంది. పుష్ప 2 సినిమా ప్రమోషన్‌లో భాగంగా దేశం మొత్తం అల్లు అర్జున్‌తో రష్మిక మందన్న చక్కర్లు కొడుతోంది. బీహార్, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో బ్యాక్ టు బ్యాక్ ఈవెంట్స్ లో పాల్గొన్న రష్మిక తాజాగా గోవాలో ప్రత్యక్ష్యం అయింది.గోవాలో జరుగుతున్న ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా వేడుకలో రష్మిక మందన్న పాల్గొంది. తాను పుష్ప 2 సినిమా ప్రమోషన్ కోసం వచ్చాను అని, పుష్ప 2 సినిమాను దేశవ్యాప్తంగా ప్రేక్షకులు చూసి ఆధరిస్తారు అనే నమ్మకం ఉందని చెప్పుకొచ్చింది. అంతే కాకుండా సినిమా ప్రతి ఒక్కరికి నచ్చే విధంగా ఉంటుంది అనే విశ్వాసంను వ్యక్తం చేయడం జరిగింది. బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకుంటుంది అంటూ రష్మిక పుష్ప 2 పై అంచనాలు పెంచే విధంగా వ్యాఖ్యలు చేయడం జరిగింది. సినిమాలో బన్నీ మరోసారి అద్భుతమైన నటన కనబర్చారు అంటూ ఆమె పేర్కొంది.రిపోర్టర్స్‌తో మాట్లాడిన సమయంలో అల్లు అర్జున్‌కి పుష్ప 1 తో జాతీయ అవార్డు దక్కింది. పుష్ప 2 సినిమాలో మీ నటనకు గాను జాతీయ అవార్డు వస్తుందని భావిస్తున్నారా అని ప్రశ్నించగా జాతీయ అవార్డు వస్తుందని అనుకుంటున్నాను అంటూ నవ్వేసింది. దాంతో అక్కడ ఉన్న వారు సైతం పెద్దగా నవ్వేశారు. పుష్ప 2 సినిమాలో రష్మిక స్క్రీన్ ప్రజెన్స్ కాస్త ఎక్కువే ఉండవచ్చు. అయితే జాతీయ అవార్డు దక్కే స్థాయిలో ఆమె స్క్రీన్ ప్రజెన్స్ ఉండక పోవచ్చు అనే అభిప్రాయంను కొందరు వ్యక్తం చేస్తున్నారు. నేషనల్ క్రష్ భవిష్యత్తులో అయినా నేషనల్ అవార్డును సొంతం చేసుకోవాలని ఫ్యాన్స్ కోరుకుంటూ ఉన్నారు.అల్లు అర్జున్, శ్రీలీల కాంబోలో వచ్చిన కిస్సిక్ ఐటెం సాంగ్‌కి జాతీయ స్థాయిలో మంచి స్పందన దక్కింది. సినిమా విడుదల అయ్యే లోపు కిస్సిక్ సాంగ్ ఏకంగా వంద మిలియన్‌ల వ్యూస్‌ను సొంతం చేసుకునే అవకాశాలు ఉన్నాయి. అతి తక్కువ సమయంలో అత్యధికంగా వ్యూస్ రాబట్టిన పాటగా ఈ పాట నిలువబోతుంది. రష్మిక మందన్న ఈ సినిమాలో మరోసారి శ్రీవల్లి పాత్రతో మెప్పించబోతుంది. పుష్ప 2 సినిమా ఇప్పటికే రూ.1000 కోట్లకు పైగా ప్రీ రిలీజ్ బిజినెస్ చేసింది అంటూ మైత్రి మూవీ మేకర్స్ వారు ప్రకటించారు. ఈ సినిమా వసూళ్లు రూ.2000 కోట్లు సాధిస్తుంది అంటూ ప్రతి ఒక్కరు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. బాహుబలి 2 రికార్డ్‌ను బద్దలు కొట్టే విధంగా పుష్ప 2 ఉంటుందని బన్నీ ఫ్యాన్స్ నమ్మకంగా ఉన్నారు.

# ఈవీఎంలు వద్దు బ్యాలేట్ ముద్దు

## బ్యాలెట్ కోసం..రోడ్లపైకి కాంగ్రెస్...!?

(సి.రాజా రెడ్డి,కడప)





దేశంలో ఇకపై జరిగే ఎన్నికలన్నీ బ్యాలెట్ పేపర్లతోనే జరపాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోంది. దీని కోసం ఓ భారీ ఉద్యమాన్ని నిర్మిస్తామని కాంగ్రెస్ అధినేత మల్లిఖార్జున్ ఖర్గే వెల్లడించారు. ఎన్నికల్లో ఈవీఎంలు ఉపయోగిం



చడం వలన మోసం జరుగుతోందని, మోసాన్ని నివారించేందుకే బ్యాలెట్ పేపర్లతోనే ఎన్నికలను నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. దీని కోసం రాహుల్‌గాంధీ చేసినటువంటి జోడోయాత్ర లాంటిది నిర్వహిస్తామని, ఎన్నికల కమీషన్‌పై ఒత్తిడి తెస్తామని ఆయన ప్రకటించారు. కాగా ఇటీవల కాలంలో ఎన్నికల్లో ఓడిపోయిన పార్టీలన్నీ ఇవిఎంల వల్ల ఓడిపోయామని ఆరోపిస్తున్నారు. గత సార్వత్రిక ఎన్నికల దగ్గర నుంచి మొన్న జరిగిన హర్యానా, నిన్న జరిగిన మహారాష్ట్ర ఎన్నికల వరకూ ఇవిఎంల ట్యాంపరింగ్ జరిగిందనే ఆరోపణలు వస్తున్నాయి. గత ఐదేళ్ల నుంచి ఈవీఎంల ట్యాంపరింగ్‌పై ఆరోపణలు వస్తూనే ఉన్నాయి. 2019 సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి ఏకపక్షంగా విజయం సాధించడం వెనుక ఈవీఎంల ట్యాంపరింగ్ ఉందనే విమర్శలు ఉన్నాయి. అప్పట్లో జరిగిన ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో వైకాపా గెలవడానికి ఈవీఎంలే కారణమనే ఆరోపణలు వచ్చాయి. 175 స్థానాలు ఉన్న ఆంధ్రా అసెంబ్లీలో ఆ పార్టీకి 151 స్థానాలు వచ్చాయి. దీనిపై అప్పట్లోనే పెద్ద రగడ జరిగింది. దీనిపై టిడిపి ఈవీఎం లపై సుప్రీంకు కూడా వెళ్లింది. కానీ..సుప్రీం దాన్ని పట్టించుకోలేదు.

**పారదర్శికత కోసం ప్రజాఉద్యమం....!** ఈవీఎం ల అక్రమాలపై టిడిపి ఉద్యమించినా..దానికి మిగతా పార్టీల సహకారం లభించలేదు. అయితే..ఇటీవల జరిగిన ఎన్నికల్లో టిడిపి, బిజెపిలు కలిసిపోటీ చేశాయి. ఈ ఎన్నికల్లో కేంద్రంలో బిజెపి కనీస మెజార్టీ సాధించలేదు. అయితే..మిత్ర పక్షాలతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అప్పట్లో బిజెపిపై ట్యాంపరింగ్ ఆరోపణలు రాలేదు కానీ..ఆంధ్రాలో గెలిచిన టిడిపి కూటమిపై వైకాపా ఆరోపణలు చేసింది. మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి కూడా దీనిపై ఆరోపణలు చేశారు. ఆయన పార్టీ అప్పటి నుంచి దీనిపై ఆరోపణలు చేస్తూనే ఉంది. కాగా.. ఈవీఎం లను నిషేదించి, పేపర్ బ్యాలెట్‌ల ద్వారా ఎన్నికలను నిర్వహించాలని కేఏపాల్ సుప్రీంకోర్టులో కేసు వేయగా, దాన్ని సుప్రీంకోర్టు కొట్టివేసింది. గెలిచినప్పుడు సంతోషపడ్డవాళ్లు, ఓడినప్పుడు మాత్రం ఈవీఎంలపై ఆరోపణలు చేస్తున్నారని ఆక్షేపించింది. కాగా..ఇప్పుడు కాంగ్రెస్ దీనిపై ఉద్యమాన్ని నిర్వహిస్తామని ప్రకటించింది. దీంతో..రాబోయే రోజుల్లో..పేపర్ బ్యాలెట్ కోసం డిమాండ్లు ఎక్కువ కావచ్చు. మరి అధికారంలో ఉన్న బిజెపి కూటమి దీనికి అంగీకరిస్తుందా..? అంటే సమాధానం లేదనే చెప్పవచ్చు. కాగా ఈ విషయంపై సామాన్యుల్లో కూడా కొన్ని సందేహాలు ఉన్న నేపథ్యంలో పేపర్‌బ్యాలెట్లతో ఎన్నికలను నిర్వహిస్తే..పారదర్శకత ఉంటుంది. సామాన్య ప్రజల్లో నెలకొన్న సందేహాలు తీర్చాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. అభివృద్ధి చెందిన అమెరికా లాంటి దేశాల్లోనూ పేపర్ బ్యాలెట్లతోనే ఎన్నికలను నిర్వహిస్తున్న పరిస్థితుల్లో ఇక్కడ కూడా అదే విధానాన్ని అవలంభించవచ్చు. కానీ పాలకులు ఎందుకో దానిపై విముఖంగా ఉన్నారు. రాబోయే రోజుల్లో దీనిపై ప్రజలు భారీగా రోడ్లపైకి వస్తే..ప్రభుత్వం దిగరాకతప్పదు. చూద్దాం ఏమి జరుగుతుందో..?...వేచి చూడాలి.

# వికలాంగుల ఆశ్రమాన్ని సందర్శించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మాధవి లత



**వలిగొండ:నవంబర్ 29 (వార్తాప్రభ ప్రతినిధి)** మండలంలోని టేకుల సోమవారం గ్రామంలో ఉన్న సాధన మానసిక వికలాంగుల ఆశ్రమాన్ని శుక్రవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మాధవి లత సందర్శించారు ఈ సందర్భంగా ఆశ్రమంలో వసతిని పరిశీలించి అందులో వసతులను మెరుగుపరచడానికి తగు సూచనలను చేశారు ఈ సందర్భంగా మానసిక వికలాంగులకు ఆమె పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండి అబ్దుల్ మజీద్,లీగల్ ఏడు కౌన్సిల్ నకిరేకంటి మొగులయ్య,నోముల స్వామి,ప్యానెల్ అడ్వకేట్ దంతూరి సత్తయ్య,సూపర్డెంట్ గంగాభవాని తదితరులు పాల్గొన్నారు.

# "మృతురాలికి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు"



**అడ్డగూడూరు: నవంబర్ 29 (వార్త ప్రభ)** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పూలపల్లి సోమిరెడ్డి తల్లి పూలపెల్లి రాజమల్లమ్మ శుక్రవారం మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు మృతురాలికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బొమ్మగాని లక్ష్మయ్య, బాలెంల సైదులు బాలెంల విద్యాసాగర్, మారిశెట్టి మల్లేష్ , మందుల వెంకటేష్, మేకల పవన్,పొలెపాక ఉపేందర్,బాలెంల జీవన్,ఊడుగు మల్లేష్,హరికృష్ణ, సన్ని,బాబు తదితరులు పాల్గొన్నారు.

# జూన్ నాటికి ఎ.కొండూరుకు సురక్షిత కృష్ణా జలాలు

● కిడ్నీ వ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు ● వ్యాధి బాధితులకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నాం ● జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశా





ఎ.కొండూరు,నవంబర్ 29 (వార్తాప్రభ) : ఎ.కొండూరు మండలంలోని కిడ్నీ వ్యాధుల ప్రభావిత 38 గ్రామాల ప్రజలకు శాశ్వత ప్రాతిపదికన సురక్షిత కృష్ణా జలాలను రానున్న జూన్ నాటికి అందించేలా తాగునీటి సరఫరా ప్రాజెక్టు పనులను వేగవంతం చేస్తున్నామని, కిడ్నీ వ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో పాటు వ్యాధుల బారిన పడిన బాధితులకు ప్రత్యేక వైద్య సహాయం అందించి ప్రభుత్వ పరంగా అన్ని విధాలా ఆదుకుంటున్నామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశా తెలిపారు. ఎ.కొండూరు, పరిసర ప్రాంతాల్లో కిడ్నీ వ్యాధులను నివారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 50 కోట్లతో రెడ్డిగూడెం మండలం కుదప వద్ద జరుగుతున్న రక్షిత తాగునీటి రిజర్వాయర్, పైపులైన్ల పనులను శుక్రవారం జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశా అధికారులతో కలిసి పరిశీలించారు. పనుల ప్రగతిపై అధికారులకు సూచనలు చేసి, అనంతరం ఎ.కొండూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, మినీ డయాలసిస్ కేంద్రాన్ని సందర్శించి, రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కిడ్నీ వ్యాధుల ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు సురక్షితమైన కృష్ణా జలాలను అందించేందుకు రెడ్డిగూడెం మండలం, కుదప గ్రామం వద్ద నిర్మిస్తున్న ఓవర్ హెడ్ రిజర్వాయర్ పనులను పూర్తిచేయడం జరిగింది.. ఇందుకు సంబంధించి దాదాపు 200 కి.మీ. మీటర్ల మేర పైపులైన్ల పనులలో ఇప్పటికే 90 కి.మీ. మేర పూర్తయ్యాయని, మరో 22 కి.మీ. పనులు తది దశకు చేరుకున్నాయని వివరించారు. ఎ.కొండూరు మండలంలోని 38 గ్రామాల్లో ఉన్న ఓవర్ హెడ్ ట్యాంకులకు అదనంగా మరో 14 ట్యాంకులు నిర్మిస్తున్నామని తెలిపారు. ఆయా పనులను మరింత వేగవంతం చేసి నిర్దేశించిన లక్ష్యంలోపు పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీచేశామన్నారు. జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన తొలి పర్యటనగా రెడ్డిగూడెం, ఎ.కొండూరు మండలాల్లో పర్యటించి నిరుపేదలైన తండావాసుల స్థితిగతులను పరిశీలించి, వారికి మరింత మెరుగైన సహకారాన్ని అందించాలనే ఆలోచన చేస్తున్నామన్నారు. స్థానిక శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు, స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో కిడ్నీ వ్యాధిగ్రస్తుల కోసం ఏర్పాటుచేసిన మినీ డయాలసిస్ కేంద్రాన్ని మరింత సమర్థవంతంగా నిర్వహించి బాధితులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సంతృప్తికరమైన వైద్య సహాయం అందించేందుకు కృషిచేయాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు సూచించామన్నారు. మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందించే సేవలు సంతృప్తికరంగానే ఉన్నాయని మరింత మెరుగైన సేవలందించేలా ఆరోగ్య కేంద్రంలో అవసరమైన మౌలిక వసతులు మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఎ.కొండూరు, రెడ్డిగూడెం, తిరువూరు ప్రాంతాల్లో పనిచేస్తున్న ప్రభుత్వాధికారులు, సిబ్బంది అంకితభావంతో పారదర్శకమైన సేవలందించి నిరుపేదల జీవన ప్రమాణాలు పెంచేందుకు కృషిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. కలెక్టర్ వెంట స్థానిక ఆర్‌డీవో కె.మాధురి, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ విద్యాసాగర్, డీపీవో పి.లావణ్య కుమారి, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఉన్నారు.

## గ్రామ సచివాలయం వద్ద నిరసన తెలిపిన జగనన్న ఇళ్ల స్థలాల బాధితులు



కంచికచర్ల,నవంబర్ 29 (వార్తాప్రభ) : కంచికచర్ల మండలం పరిటాల గ్రామ సచివాలయం ఎదురుగా జగనన్న కాలనీ లో ఇళ్ల స్థలాలు పొందిన గ్రామ ప్రజలు ఈరోజు నిరసన తెలిపారు. లబ్ధిదారులు మాట్లాడుతూ పరిటాల గ్రామ శివారు లో గత ప్రభుత్వ హయాంలో 470 మంది కి ఇళ్ల స్థలాలు కేటాయించారు అప్పటినుంచో అద్దె లకు ఉంటున్న తమకు ఇళ్ల స్థలాలు రావడంతో సంతోష పడ్డామని కానీ తమకు కేటాయించిన స్థలం కోర్టులో ఉందని, తమకు కేటాయించిన స్థలాలు అప్పటినుంచి ఇప్పటివరకు చూపించలేదని వెంటనే చూపించాలని, తమకు న్యాయం చేయాలని, కొండలకు దగ్గరగా ఉన్న ఆ స్థలాలలో ఎలా ఇల్లు కట్టుకొని నివసించాలని ప్రశ్నిస్తున్న జగనన్న ఇళ్ల స్థలాల లబ్ధిదారులు ఈ సమస్యను ప్రస్తుత అధికారులు ఈ సమస్యపై స్పందించ క పోవడంతో నిరసనలు చేపట్టినట్టు వారు శుక్రవారం తెలియజేశారు.

## విద్యతోపాటు వృత్తి విద్యపై అవగాహన

● జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థుల క్షేత్ర సందర్శన




నందిగామ,నవంబర్ 29 (వార్తాప్రభ) : జడ్‌పీహెచ్ఎస్ నందిగామ విద్యార్థులు, ఇన్ ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు బి.అరుణ కిషోర్ ఒకేషనల్ ట్రైనర్ షేక్ సైదావలి ఆధ్వర్యంలో స్థానిక తనిష్ మోటార్స్‌ను (మహీంద్రా ట్రాక్టర్ షోరూమ్) మరియు శ్రీ మిత్రా మోటార్స్ ను (స్వరాజ్ ట్రాక్టర్ షోరూమ్) సందర్శించారు. శుక్రవారం జరిగిన ఈ సందర్శనలో విద్యార్థులు వివిధ రకాల ట్రాక్టర్లను,వాటి సాంకేతిక విశేషాలను తెలుసుకునే అవకాశం లభించింది. షోరూమ్ సిబ్బంది విద్యార్థులకు ట్రాక్టర్ల పనితీరు, ఇంజిన్ శక్తి, ఇంధన సామర్థ్యం,అధునాతన ఫీచర్లు గురించి వివరించారు. విద్యార్థులు ఈ సందర్శన ద్వారా వ్యవసాయ రంగం, టెక్నాలజీ అభివృద్ధి గురించి అవగాహన పెంచుకున్నారు.భవిష్యత్తులో ఆటోమొబైల్స్ రంగంలో కెరీర్‌ను అభివృద్ధి చేసుకోవాలనే ఆశయాలను నెలకొల్పింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి త్రాగునీరు అందిస్తాం : గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు,నవంబర్ 29 (వార్తాప్రభ) : గిద్దలూరు నగర పంచాయతీలోని ప్రతి ఇంటికీ తాగు నీరందిస్తామని గిద్దలూరు ఎమ్మెల్యే శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి గారు అన్నారు. శుక్రవారం స్థానిక నగర పంచాయతీ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న రెండు సంవత్సరాలలో ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్లు ఏర్పాటు చేసి తాగునీటిని అందిస్తామని, ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాలలో కూడా ఇంటింటికి తాగు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారిని కోరడం కూడా జరిగిందని అన్నారు. అలాగే గిద్దలూరు పట్టణానికి తాగు నీరు అందించడానికి దగ్గరలో ఉన్న రామన్న కతువా నుండి నీరు తెచ్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. రానున్న వేసవిలో కూడా నీటి ఎద్దడిని నివారించే చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి సహకారంతో గిద్దలూరుకి మరిన్ని నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని అన్నారు. అలాగే గిద్దలూరు నగర పంచాయతీని ఆదర్శమైన నగర పంచాయతీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. దీనికి కౌన్సిలర్లు, నగర పంచాయతీ అధికారులు కూడా కృషి చేయాలనీ తెలిపారు. త్వరలో ప్రజా సమస్యల పరిష్కారానికి తాను కూడా ప్రతి వార్డులో అన్ని శాఖల అధికారులతో కలిసి పర్యటన చేస్తానని, పట్టణంలో ట్రాఫిక్, పరిశుభ్రత పై అధికారులు దృష్టి సారించాలని, అధికారులు కూడా అన్ని వార్డులలో ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలు పరిష్కారించాలని, నగర పంచాయతీ అధికారులు అలసత్వం ప్రదర్శించకుండా బాధ్యతగా మెలగాలని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, కమిషనర్ వెంకటదాస్, నగర పంచాయతీ కౌన్సిలర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన శ్రీ కృష్ణ ఆలయ కమిటీ సభ్యులు



గిద్దలూరు, నవంబర్ 29 (వార్తాప్రభ) : గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ను పట్టణంలోని శ్రీ కృష్ణ ఆలయ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర పి. ఏ.సి.సభ్యులుగా ఎన్నికైన ఎమ్మెల్యే కి పూలమాల శాలువా వేసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియచేశారు.. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నంద్యాల శ్రీనివాసులు, ఓబిలిబోయిన వెంకటయ్య, దారం గురువయ్య, చల్లా రమేష్, బాల గురువయ్య, మొర్రి పిచ్చయ్య, వెంకటేశ్వర్లు, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి సమస్యపై దృష్టి సారించిన పురపాలక సంఘం




నందిగామ,నవంబర్ 29 (వార్తాప్రభ) : శుక్రవారం స్థానిక పాత బస్టాండ్ లోని బాబు జగజీవన్ రామ్ హాలు నందు పురపాలక సంఘం కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగినది. ఈ సమావేశంలో 18 అంశాలతో ఎజెండాను ప్రతిపాదించగా సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ప్రధానంగా మంచినీటి సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి 20 వార్డులలో గల నిరుపయోగంగా ఉన్న హ్యాండ్ బోర్ల పంపుల పునరుద్ధరణకు ప్రతిపాదన చేశారు. నూతన వీధిలైట్లు గుంతలు లేని రోడ్లను ఏర్పాటు చేయుటకు మరియు తదితర అంశాలను కౌన్సిల్ సమావేశంలో సభ్యులు తీర్మానం చేశారు.ఈ సమావేశంలో కమిషనర్ రమణబాబు వార్డు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం ముక్తికి, మోక్షానికి సోపానం-కొల్లా రాంబాబు గురుస్వామి



కృత్తివెన్ను,నవంబర్ 29 (వార్తాప్రభ) : బంటుమిల్లి గ్రామంలోని శ్రీ సీతారామ స్వామివారి దేవస్థానం రామాలయం నందు మాల ధరించిన అయ్యప్ప శివ భవాని హనుమ గోవింద సర్వ దీక్షాపరులకు అన్నసమారాధన సద్ది కార్యక్రమం శుక్రవారం నాటికి14 రోజుకు చేరుకుంది. గత 22 సంవత్సరాల నుండి ఈ నిత్య అన్న సమారాధన కార్యక్రమం భక్తుల సహాయ సహకారాలతో దిగ్విజయంగా జరుగుతున్నదని,అన్న సమారాధన ఆశ్రమం నిర్వాహకులు కొల్లా రామచంద్ర రావు రాంబాబుగురు స్వామి తెలియజేశారు. ఈ అన్న సమారాధన కార్యక్రమం,నవంబర్16వ తారీఖున మొదలుకొని డిసెంబర్ 8వ తారీకు వరకు ఈ నిత్య అన్న సమారాధన కార్యక్రమం జరుగుతుందని, గురు స్వామి తెలియజేశారు. 14వ రోజు శుక్రవారం సద్ది దాతలు మచిలీపట్నం వాస్తవ్యులు, చీలి రమేష్ జ్ఞాపకార్థం చీలి అనురాధ మరియు కుటుంబ సభ్యుల సహకారంతో నిర్వహించారు.. ఈ అన్న సమారాధన కార్యక్రమంలో కొల్ల రామచంద్రరావు రాంబాబు గురుస్వామితోపాటు అయ్యప్ప స్వామి భక్త బృందం పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పై వెనువెంటనే స్పందిస్తున్న ఎమ్మెల్యే

● సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న సమస్య కు 24 గంటల వ్యవధి లో పరిష్కారం



గన్నవరం,నవంబర్ 29 (వార్తాప్రభ) : ప్రజా సమస్యల పరిష్కారం కోసం గన్నవరం ఎమ్మెల్యే , ఏపీ ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు నిత్యం కృషి చేస్తున్నారు . ఈ నెల 26 వ తేదీన ఓ పత్రిక లో వచ్చిన "అండర్ పాస్ అంటే హడల్! ప్రమాద భరితం గా మారిన జాతీయ రహదారి, నాలుగు నెలల్లో 8 మంది మృత్యువాత. " అనే కథనం పై స్పందించిన ఆయన తక్షణమే గొల్లపూడి నుండి చిన్న అవుటుపల్లి జాతీయ రహదారి వద్ద ఉన్న సర్వీస్ రోడ్ల వద్ద స్పీడ్ బ్రేకర్లు వేసి వేగాన్ని నియంత్రించి ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని ఎన్.హెచ్ అధికారులను ఆదేశించారు. అలానే గన్నవరం గాంధీ బొమ్మ సెంటర్ నందు రోడ్డు మధ్య లో దిబ్బ లా ఏర్పడి ద్విచక్ర వాహనాలు ప్రమాదాలకు గురి అవుతున్నారని గత రోజు సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే త్వరిత గతిన సమస్య కు పరిష్కారం చూపారు .వెనువెంటనే స్పందించి సమస్య కు పరిష్కారం చూపటం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## నాటు సారా పట్టివేత



కృత్తివెన్ను,నవంబర్ 29 (వార్తాప్రభ) : కృష్ణాజిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు ఆదేశానుసారం మచిలీపట్నం సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ ఎండి సుభాని ఆధ్వర్యంలో పెడన సీఐ కే నాగేంద్రరావు పర్యవేక్షణలో కృత్తివెన్ను ఎస్ఐ ఏ పైడి బాబు నకు అందిన రహస్య సమాచారం మేరకు పోడు గ్రామంలో సముద్రం ఒడ్డున ముళ్ళ పొదల్లో దొంగ చాటుగా నాటు సారా కాస్తున్న ఇద్దరు వ్యక్తులను కృత్తివెన్ను ఎస్ఐ తన సిబ్బందితో దాడి చేసి వారిని అదుపులోనికి తీసుకుని వారి వద్ద లభ్యమైన 20 లీటర్ల నాటు సారా మరియు 70 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు.దాని విలువ సుమారు నలభై ఒక్క వేల రూపాయలు ఉంటుందని.. నాటు సారా కాస్తూ పట్టుబడిన ఇద్దరినీ అరెస్టు చేసి కేసు నమోదు చేసి వారిని రిమాండ్ కు తరలించడం జరిగిందని... ఎవరైనా చట్ట వ్యతిరేకమైన పనులకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఒక ప్రకటనలో ఎస్సై ఏ పైడి బాబు తెలిపారు. అంతేకాక ఎవరైనా చట్ట వ్యతిరేకమైన చర్యలకు సంబంధించిన సమాచారం తెలియపరిస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్సై తెలిపారు.

## సిపి ఉత్తర్వులు ప్రకారం నవాబు పేట సందర్శించిన ఏసీపీ తిలక్



పెనుగంచిప్రోలు,నవంబర్ 29 (వార్తాప్రభ) : పెనుగంచిప్రోలు మండలం లోని నావాబుపేట గ్రామం లో వాటర్ యూ జర్ అసోసియేషన్ ఎన్నికలు డిశంబర్ 8 తేదీన జరగ నున్నాయి ఎల క్ష న్ నిమిత్తం సిపి ఉత్త ర్వు లు ప్రకారం శుక్రవారం నందిగామ డివిజన్ ఏసీపీ తిలక్ జగ్గయ్యపేట సర్కిల్.సి ఐ. వెంకటేశ్వరరావు. పెనుగంచిప్రోలు ఎస్ ఐ. అర్జున్. లు గ్రామాని సంబందించి.రామన్న పంట చెరువును పరిశీలించారు. అనంతరం పీకేట్ సిబ్బంది ని చెక్ చేసి. పీకేట్ సిబ్బంది ని పెంచాలని ఎస్ ఐ అర్జున్ కు సూచించారు.ప్రజల ను ఉద్దేశించి ఎలక్షన్ టైం లో ఎలాంటి అలర్లు జరకుండా ఉండాలని ప్రజలకు సమావేశం ఏర్పాటు చేయాగ గ్రామం లో ప్రజలు సుమారు 50 మంది హాజరైన్నారు.

## శ్రీ తిరుపతమ్మ అమ్మ వారికీ ఒక రోజు పూల దండల అలంకరణ కు విరాళం



పెనుగంచిప్రోలు నవంబర్ 29 (వార్తాప్రభ) : పెనుగంచిప్రోలు లో వేంచేసి వున్న శ్రీ తిరుపతమ్మ అమ్మవారి కీ పూల అలంకరణ నిమిత్తం పల్నాడు జిల్లా దాచేపల్లి గ్రామ వాస్తవ్యులు భవిరి శెట్టి. సైదులు.ధర్మపత్నీ పవిత్ర దంపతులు10,001/- (పదివేల ఒక రూపాయలు) ఒకరోజు పూల దండల అలంకారం నిమిత్తం శుక్రవారం ఆలయ ఏ ఈ ఓ. తిరుమలేశ్వర రావు కు అందజేశారు. ఈ సందర్భంగా వారికి అమ్మవారి శేష వస్త్రములు తీర్థ ప్రసాదములు అందజేసినారు.

## చికెన్ వ్యర్థాల రవాణాను చేస్తున్న వారిపై కఠిన చర్యలు



నూజివీడు,నవంబర్ 29 (వార్తాప్రభ) : చేపల చెరువు లకు చికెన్ వ్యర్థాలను ఆహారంగా వేస్తూ ఇటు పర్యావరణానికి అటు ప్రజల యొక్క ఆరోగ్యానికి హాని కలిగించే వారిపై జిల్లా ఎస్పీ శ్రీ కె ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ వారు నూజివీడు డిఎస్పీ కె వి వి ఎన్ వి ప్రసాద్ యొక్క ఆదేశాలపై చికెన్ వ్యర్థాలను రవాణా చేసే వారి యొక్క ఆటలను కట్టిస్తున్న పెదపాడు ఇన్చార్జి ఎస్ఐ కట్టా శారదా సతీష్ ఈ రోజు అనగా 29.11.2024 వ తేది నాడు పెదపాడు ఎస్ఐ గారికి రాబడిన సమాచారం మేరకు వారి యొక్క సిబ్బందితో వాహన తనిఖీలు నిర్వహించగా AP 39 UU 4649 ఐషర్ ట్రక్కు లలో చికెన్ వ్యర్థాలను చేపల చెరువులకు సరఫరా చేస్తున్నటు వంటి వాహనము అదుపు లోనికి తీసుకుని డ్రైవర్ మరియు యజమానులు పై చేపల చెరువుల యజమానులపై చర్యలు తీసుకుంటున్న పెదపాడు ఎస్సై కట్టా శారదా సతీష్ సదరు వాహన యజమానులపై డ్రైవర్ పై కేసులు నమోదు చేసి చికెన్ వ్యర్థాలను ధ్వంసం చేసిన పెదపాడు ఇన్చార్జి ఎస్ఐ ఈ పత్రిక ప్రకటన ద్వారా తెలియ చేసినారు. ప్రజల ఆరోగ్యానికి వాతావరణ కాలుష్యానికి కారణం అవుతున్న చికెన్ వ్యర్థాల రవాణాను చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు చికెన్ వ్యర్థాలను రవాణా చేస్తున్న వారి యొక్క సమాచారాన్ని డయల్ 112 కు గాని పెదపాడు ఎస్ఐ ఫోన్ నెంబర్ 9440796637 కు సమాచారాన్ని అందించాలని సమాచారం అందించిన వారి యొక్క వివరాలను గోప్యం గా ఉంచుతామని ఈ పత్రిక ప్రకటన ద్వారా పెదపాడు ఎస్ఐ కట్ట శారదా సతీష్ గారు తెలియ చేసినారు

## కానుమోలు ఆయుర్వేద వైద్యశాల అభివృద్ధి కొరకు విరాళం



హనుమాన్ జంక్షన్,నవంబర్ 29 (వార్తాప్రభ) : బాపులపాడు మండలం కానుమోలు లో ఉన్న ఆయ-ుష్ మాన్ ఆరోగ్య మందిర్ ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలకు బాపులపాడు మాజీ జెడ్ పి టి సి సభ్యులు సుంకర సుభాష్ చంద్రబోస్ శుక్రవారం 50,000 వేల రూపాయలు విరాళం అందించారు. పంచకర్మ చికిత్సలు అందుబాటులోకి తీసుకువచ్చి కానుమోలు ఆయుర్వేద వైద్యశాలను అభివృద్ధిలోకి తీసుకువెళ్లిన డాక్టర్ వాహినీ నీ అభినందిస్తూ ఈ విరాళాన్ని అందించారు. ఈ విరాళాన్ని పంచకర్మ సిబ్బందికి , మందులకు వినియోగించాలని సుంకర సుభాష్ చంద్రబోస్ కోరారు. వేర్వేరు ప్రాంతాల నుండి కానుమోలు హాస్పిటల్ కు వస్తున్న పేషెంట్ల ను చూసి నమ్మలేకపోయారు. తాను తన మిత్రులందికీ చెప్పి మరో 50, 000 వేల రూపాయలు అందజేస్తానని సుంకర చెప్పారు. ఈ కార్యక్రమంలో కానుమోలు మాజీ సర్పంచ్ లు చింతల వెంకట శివ అప్పారావు, దన్నే దుర్గారావు, లయన్స్ క్లబ్ ఆఫ్ హనుమాన్ జంక్షన్ గ్లోబల్ ప్రెసిడెంట్ తాడి రంగారావు, లయన్ అక్కినేని శ్రీనివాస ఫణీంద్ర , వేగిరెడ్డి బాలాజీ , గ్రామ ప్రముఖులు చలమలశెట్టి వెంకట చలపతి రావు, బయ్యా రత్న గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## కాలువ పూడిక తీత పనులు



పెనుగంచిప్రోలు, నవంబర్ 29 (వార్తాప్రభ) : పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల వెంకట సీతారామయ్య ఆదేశాల మేరకు ఇది మంచి ప్రభుత్వం అనటానికి నిదర్శనముగా చూరుగ్గా జేసిపి తో సాగుతున్న కాలువ పనుల ను దగ్గరుండి నీటి సంఘం అధ్యక్షులు కర్ల నాగేశ్వరరావు. కాలువ పనులు చేయిస్తున్నారు.దీనికి పలువురు రైతులు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## భక్తులతో పోటెత్తిన నడకుదురు..



చల్లపల్లి/అవనిగడ్డ,నవంబర్ 29 (వార్తాప్రభ) : చారిత్రక పుణ్యక్షేత్రం నడకుదురు శ్రీ పృథ్వీశ్వరస్వామి ఆలయం భక్తులతో పోటెత్తింది.పరమ పవిత్రమైన కార్తీక మాస శివరాత్రి సందర్భంగా గర్భాలయంలో కొలువైన శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత శ్రీ పృథ్వీశ్వరస్వామి వారికి ఆలయ అర్చకులు విశేష పూజాకార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం స్వామివారి ఉసిరి వనంలో ఏర్పాటు చేసిన వనసమారాధన కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.భక్తుల శివనామస్మరణతో ఆలయ పరిసరాలు మార్మోగాయి.

